# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 265 | హైదరాబాద్ | గురువారం 16-04-2026 | పేజీలు : 12 | వెల : 1.00




డీలిమిటేషన్ పై తన వైఖరి వెల్లడించిన విజయ్ 11లో

# రేషన్ 'పరేషాన్'.. లబ్ధిదారుల అవస్థలు!

- మూడు నెలల కోటా ఒక్కసారిగా పంపిణీ.. ఆటో ఛార్జీల మోత
- గోధుమల మాయాజాలం.. కిలోకు రూ. 16 వసూలు చేస్తున్న డీలర్లు
- సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టి సారించాలి... 12లో

బంగారు తెలంగాణలో రేషన్ కష్టాలు

మంత్రి, కమిషనర్ దృష్టి సారించాలి








## మరో ఉద్యమానికి కేసీఆర్ సిద్ధం: కేటీఆర్

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తామన్న కేటీఆర్ 11లో
- డీలిమిటేషన్ బిల్లు పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక





## హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక

- తెలంగాణలో పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రానున్న మూడు రోజుల్లో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం
- వడగాలులు వీచే జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ 11లో

## విజయ్‌పై డీఎంకే 'వర్క్ ఫ్రమ్ హోమ్' సెటైర్లు!

- ఎన్నికల ప్రచార సభలను రద్దు చేసుకున్న విజయ్
- అధినేత నిర్ణయంతో తమిళగ వెట్రి కళగం శ్రేణుల్లో కొంత గందరగోళం
- డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రచారం కొనసాగిస్తామని పార్టీ ప్రకటన 11లో





## సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలు గతేడాది కంటే పెరిగిన ఉత్తీర్ణత

- సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలు విడుదల
- 93.70 శాతంగా నమోదైన ఉత్తీర్ణత
- గతేడాది కంటే స్వల్పంగా పెరిగిన పాస్ పర్సంటేజ్
- 95 శాతానికి పైగా మార్కులు సాధించిన 55 వేల మంది విద్యార్థులు
- సుమారు 1.47 లక్షల మందికి కంపార్ట్‌మెంట్ అవకాశం 11లో

## భారత్‌లో తొలిసారి.. హైదరాబాద్‌లో యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్

- ఫ్యూచర్ సిటీలో శాశ్వత ప్రాంగణం.. తాత్కాలికంగా లేక్ వ్యూ గెస్ట్ హౌస్
- 2027-28 విద్యా సంవత్సరం నుంచి కోర్సులు ప్రారంభమయ్యే అవకాశం
- హైదరాబాద్‌ను గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వ అడుగులు 11లో



# హైబ్రీడ్ మోడల్ సాధ్యమా....

లోక్‌సభ సీట్ల సంఖ్యను భారీగా పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 850కి పెంచాలని ప్రతిపాదిస్తూ కేంద్రం గురువారం నాడు బిల్లులను ప్రవేశపెట్టనుంది. ఇందులో భాగంగా రాష్ట్రాల నుండి 815 సీట్లు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 35 సీట్లు ఉండేలా ప్రణాళిక రూపొందించారు. రెండు వారాలుగా ఈ విషయంపై రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు సాగుతుండగా, ఎంపీలకు ఈ ముసాయిదా చట్టం ప్రతులను పంపిణీ చేయడంతో ఈ ప్రక్రియ అధికారికంగా ముందడుగు పడింది. రాజ్యాంగంలోని అధికరణ 82 ప్రకారం, ప్రతి జనాభా గణన తర్వాత రాష్ట్రాలకు కేటాయించే లోక్‌సభ సీట్లను జనాభా మార్పులకు అనుగుణంగా సర్దుబాటు చేయాలి. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల విభజన 1971 జనాభా గణన ఆధారంగా జరిగింది. 2001లో చేసిన 84వ రాజ్యాంగ సవరణ ప్రకారం, 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణన వరకు నియోజకవర్గాల సరిహద్దుల మార్పుపై నిషేధం ఉంది. అయితే, తాజా బిల్లులో ఈ నిబంధనను సవరించి, 2011 జనాభా గణన ఆధారంగానే ఈ పునర్విభజన ప్రక్రియను చేపట్టాలని కేంద్రం భావిస్తోంది.మహిళా రిజర్వేషన్ల అమలుతో ఈ డిలిమిటేషన్ ప్రక్రియ ముడిపడి ఉండటం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం ప్రకారం, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% సీట్లు కేటాయించాల్సి ఉంది. అయితే ఇది జనాభా గణన మరియు డిలిమిటేషన్ తర్వాతే సాధ్యమని ప్రభుత్వం గతంలో పేర్కొంది. తాజా ప్రతిపాదనల ప్రకారం సీట్ల సంఖ్యను 850కి పెంచితే, అందులో సుమారు 270 సీట్లు మహిళలకు రిజర్వ్ అవుతాయి. లోక్‌సభ స్థానాలను దాదాపు 50 శాతం పెంచాలన్న ప్రతిపాదనపై కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ.. ఈ ప్రక్రియ కేవలం అంకగణితంలా కాకుండా రాజకీయంగా అందరికీ సమన్యాయం చేసేలా ఉండాలని కోరింది. ముఖ్యంగా జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలు, కేవలం జనాభా తక్కువగా ఉందన్న కారణంతో పార్లమెంట్‌లో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోకూడదని సోనియా గాంధీ అభిప్రాయపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాలలో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్నందున, సీట్ల పెంపు వల్ల వారికి అదనపు లబ్ధి చేకూరితే దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కినట్లు అవుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పొడిగించిన ప్రభుత్వం, ఈ మూడు రోజుల ప్రత్యేక వ్యవధిలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి లాంటి నేతలు ప్రతిపాదిస్తున్న హైబ్రీడ్ మోడల్, రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తి మారకుండా సీట్లు పెంచే వ్యూహాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటుందో లేదో వేచి చూడాలి. ఏది ఏమైనా, దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చేసే ఈ డిలిమిటేషన్ ప్రక్రియపై ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ స్థానాలను పెంచే ప్రక్రియను వేగవంతం చేస్తున్న తరుణంలో, స్టాలిన్ దీనిపై తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు.ముఖ్యమంత్రి స్టాలిన్ తన తాజా వీడియో సందేశంలో కేంద్ర ప్రభుత్వానికి తుది హెచ్చరించారు. కేవలం జనాభా ప్రాతిపదికన డిలిమిటేషన్ చేపడితే, దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది కేవలం బెదిరింపు కాదు.. తమిళనాడు ఎన్నడూ చూడని రీతిలో ఒక మహా ఉద్యమాన్ని చూస్తారు. ప్రతి కుటుంబం వీధిలోకి వస్తుంది, రాష్ట్రం మొత్తం స్తంభిస్తుంది అని ఆయన ఘాటుగా హెచ్చరించారు. 1950, 60లలో హిందీ వ్యతిరేక ఉద్యమాల సమయంలో డీఎంకే చూపిన ఉధృతిని మరోసారి దేశం చూస్తుందని ఆయన సంకేతాలిచ్చారు.తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి జనాభాను నియంత్రించాయని, ఇప్పుడు జనాభా తక్కువగా ఉందని పార్లమెంట్‌లో సీట్లు తగ్గించడం అంటే అభివృద్ధి చెందిన రాష్ట్రాలను శిక్షించడమేనని స్టాలిన్ వాదిస్తున్నారు. జనాభా పెంచుకున్న రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు ఇచ్చి, నియంత్రించిన రాష్ట్రాలకు అన్యాయం చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఇది సమాఖ్య స్ఫూర్తిపై దాడి అని, దక్షిణాదిని రాజకీయంగా బలహీనపరిచే కుట్రని స్టాలిన్ అంటున్నారు. ఇండియా కూటమిలో కీలక సభ్యుడైన స్టాలిన్, ఈ విషయంలో కూటమి యొక్క గొంతుకగా మారారు. డిలిమిటేషన్ అనేది కేవలం అంకెల గారడీ కాకూడదని, అది రాజకీయ సమానత్వం కల్పించేలా ఉండాలని కూటమి డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రీడ్ మోడల్ జనాభాతో పాటు జిఎస్‌డిపిని పరిగణనలోకి తీసుకోవడం పై కూటమిలో చర్చ జరుగుతోంది. రాష్ట్రాల మధ్య ఉన్న ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకు వెళ్తే తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని కూటమి స్పష్టం చేసింది.మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలంటే డిలిమిటేషన్ తప్పనిసరి అని కేంద్రం చెప్పడాన్ని స్టాలిన్ తప్పుబడుతున్నారు. మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ ఆ పేరుతో దక్షిణాది రాష్ట్రాల సీట్ల వాటాను తగ్గించే ప్రయత్నాన్ని సహించబోమని ఆయన స్పష్టం చేశారు. మహిళా కోటాను నియోజకవర్గాల పెంపుతో సంబంధం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన, స్టాలిన్ హెచ్చరికలతో ఈ డిలిమిటేషన్ అంశం కేవలం తమిళనాడుకు పరిమితం కాకుండా మొత్తం దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి సమస్యగా మారుతోంది. ఇప్పటికే కేరళ, కర్ణాటక నేతలతో స్టాలిన్ సంప్రదింపులు జరుపుతున్నారు. కేంద్రం ఏకపక్షంగా ముందడుగు వేస్తే, ఉత్తరాది వర్సెస్ దక్షిణాది అనే భావన దేశ సమగ్రతకు భంగం కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

==============================

# రాజ్యసభకు ఊహించని పేర్లు



విజయవాడ, ఏప్రిల్ 14

ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి ప్రారంభం అయింది. ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు రాజ్యసభ సభ్యులు జూన్ 21న పదవీ విరమణ చేయనున్నారు. అందుకే ఇప్పుడు ఎన్నికల కమిషన్ వారి స్థానంలో కొత్త వారి ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధపడింది. కూటమికి ఏకపక్షంగా బలం ఉండడంతో.. వారి ఖాతాలోనే ఈ నాలుగు రాజ్యసభ స్థానాలు పడనున్నాయి. అయితే ఆశావహులు చాలామంది ఉన్నారు. కానీ 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల ఎంపిక కు శ్రీకారం చుట్టింది కూటమి. అయితే అన్ని పార్టీల్లోనూ ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. కానీ ఈసారి కొత్త వారికి ఛాన్స్ ఇస్తారని ప్రచారం నడుస్తోంది. అదే సమయంలో సీనియర్లు సైతం పదవులు ఆశిస్తున్నారు.ఏపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ నత్వాని, సానా సతీష్ పదవి విరమణ చేయనున్నారు. అయితే ఇందులో సతీష్ టీడీపీకి చెందిన నేత. ఏడాది కిందట ఆయన రాజ్యసభకు ప్రమోట్ అయ్యారు. అప్పట్లోనే మరోసారి రెన్యువల్ ఇస్తామని టిడిపి నాయకత్వం హామీ ఇచ్చింది. అయితే ఇప్పుడు టిడిపికి రెండు.. జనసేన, బిజెపికి చెరో ఒక రాజ్యసభ పదవి ఇస్తామన్న ఒప్పందం పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ లెక్కన టిడిపికి రెండు పదవులు దక్కనున్నాయి. అందులో ఒక్కటి సానా సతీష్ కు ఖరారు అయింది. మిగతా పదవి కోసం పార్టీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనూహ్యంగా భారత్ బయోటెక్ అధిపతి ఎల్లా కృష్ణా పేరు వినిపిస్తోంది. మరోవైపు గల్లా జయదేవ్ సైతం రేసులో ఉన్నారు. యనమల రామకృష్ణుడు తో పాటు వర్ల రామయ్య పేరు కూడా వినిపిస్తోంది. జూనియర్ల కోటాలో చింతకాయల విజయ్ సైతం రాజ్యసభ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.జనసేనకు సంబంధించి అనేక పేర్లు తెరపైకి వస్తున్నాయి. అయితే ఆది నుంచి ప్రముఖంగా వినిపించిన పేరు లింగమనేని రమేష్. ప్రముఖ పారిశ్రామిక వ్యాప్తంగా ఉన్న ఆయన 2024 ఎన్నికల్లో జనసేనకు అన్ని విధాలుగా అండగా నిలిచారు. పైగా సీఎం చంద్రబాబుకు సన్నిహితుడు కూడా. అయితే మరోవైపు అల్లు అరవింద్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ మొగ్గు మాత్రం లింగమనేని రమేష్ వైపు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పవన్ కళ్యాణ్ ఇష్టం పై ఆధారపడి ఉంటుంది. తొలి రాజ్యసభ పదవి జనసేనకు. అందుకే పవన్ కళ్యాణ్ ఆచితూచి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.భారతీయ జనతా పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందా అనే చర్చ నడుస్తోంది. అయితే రాష్ట్రం నుంచి ఆ పార్టీలో ఆశావహులు చాలామంది ఉన్నారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఏపీ నుంచి తమిళనాడు రాష్ట్రానికి చెందిన నేత అన్నామలైను రాజ్యసభకు పంపిస్తారన్న ప్రచారం ఉంది. ప్రస్తుత తమిళనాడు ఎన్నికల్లో అన్నామలై పోటీ చేయడం లేదు. అందుకే ఏపీ నుంచి రాజ్యసభ పదవి ఇచ్చి ఆయనను క్యాబినెట్ లోకి తీసుకుంటారన్న టాక్ నడుస్తోంది. మరోవైపు పారిశ్రామిక కోటాలో పరిమళ్ నత్వానికి మరో ఛాన్స్ ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. మరి ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయో చూడాలి.

# సింహాచలం భక్తుల భద్రత కోసం ఏఐ



విశాఖపట్టణం, ఏప్రిల్ 14,

సింహాచలం అప్పన్న ఆలయంలో చందనోత్సవానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఏప్రిల్ 20న చందనోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత.. ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే భక్తుల భద్రత కోసం తొలిసారిగా ఏఐ వినియోగించనున్నట్లు అనిత తెలిపారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.సింహాచలం చందనోత్సవానికి ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. సింహాచలం అప్పన్న ఆలయంలో ఏప్రిల్ 20వ తేదీన చందనోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే అప్పన్న నిజరూప దర్శనం టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతులలో భక్తులకు నిజరూప దర్శనం టికెట్లు జారీ చేస్తున్నారు. చందనోత్సవానికి ఈ ఏడాది సుమారుగా రెండు లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. భక్తుల భద్రత కోసం సింహాచలం ఆలయంలో తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించాలని అధికారులు నిర్ణయించారు.మరోవైపు సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా సింహగిరిపై భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం పరిశీలించారు. ఈ ఏడాది సుమారు 2 లక్షల మంది భక్తులు స్వామివారి నిజరూప దర్శనం కోసం వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో.. సామాన్య భక్తుల దర్శనానికి పెద్దపీట వేయనున్నట్లు అనిత తెలిపారు. ఆరోజు తెల్లవారుజామున మూడు గంటల నుంచే సింహాచలం ఆలయంలో దర్శనాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. భక్తుల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు తొలిసారిగా ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు వంగలపూడి అనిత వెల్లడించారు.అలాగే ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని సింహాచలం కొండపై పది చోట్ల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని.. నిరంతరాయంగా మజ్జిగ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి అనిత తెలిపారు.రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. అత్యవసర సేవల కోసం ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ఆలయం వద్ద అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, స్వామివారి నిజరూప దర్శనం , ప్రశాంతంగా జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్? హోం మంత్రి వివరించారు. సింహాచలం చందనోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.మరోవైపు చందనోత్సవం సందర్భంగా సింహాచలంలో గంధం అరగతీత కార్యక్రమానికి శాస్త్రోక్తంగా శ్రీకారం చుట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రాల సాక్షిగా ఈ ప్రక్రియ ప్రారంభించారు. ఆలయ ఆచారం ప్రకారం గంధం అరగతీత కార్యక్రమం మూడు రోజులు కొనసాగుతుంది. గంధం అరగతీత కార్యక్రమాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివస్తున్నారు.

# గంజాయి బ్యాచ్ అరెస్టు

శామీర్ పేట , ఏప్రిల్ 14,

మేడ్చల్ జిల్లా, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూరులో గంజాయి అమ్ముతున్న ముఠాను ఎస్ఓటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొల్తూరు నుంచి తుర్కపల్లి వెళ్లే ఓ గ్రౌండ్లో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అమ్ముతున్నట్లు ముందస్తు సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. కొల్తూర్ ప్రాంతాల్లో13 మంది గంజాయి అమ్ముతుండగా పోలీసులు దాడులు చేశారు. ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకోగా మరో ఏడు మంది పరారయ్యారు. వీరి వద్దనుండి సుమారు రెండు లక్షల వరకు విలువ చేసే 3 కిలోల గంజాయిని, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని తుర్కపల్లిలోని జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్కు అప్పగించారు.పట్టుబడిన వారంతా చుట్టూ పక్కల గ్రామాలకు చెందిన యువకులుగా గుర్తించారు.

# తల్లిని తిడుతున్నాడని తమ్ముడి హత్య


హైదరాబాద్ , ఏప్రిల్ 14,

చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సొంత తమ్ముడు షాప్దాన్ హుస్సేన్ ను అన్న హాషిం హుస్సేన్ హత్య చేసాడు. బుధవారం ఉదయం 5 నుంచి 6 గంటల మధ్యలో అజంపుర ముస్లిం మెటర్నటీ హాస్పిటల్ బ్యాక్ సైడ్ చోటు చేసుకుంది మృతుడు నిత్యం తాగి వచ్చి తల్లిని తిట్టేవాడు. ఈ క్రమంలో విసుగు చెంది అన్న హత్య చేసినట్లు తెలుస్తోంది. చాదర్ ఘాట్ ఉస్మాన్ పురా లో నివసముండే అన్నదమ్ములు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నాడు. చాదర్ ఘట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

చిత్తూరు:తిరుపతి - జాతీయ రహదారిలోని కాణిపాకం పట్నం బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న ట్రక్కు ను సుజికి ఎస్ క్రాస్ కారు ఢీకొనడంతో కారు నడుపుతున్న వ్యక్తి మృతి చెందాడు. కారులో చిక్కుకున్న మృతదేహాన్ని బయటకు తీసేందుకు తవణంపల్లి పోలీసులు చాలా కష్టపడాల్సి వచ్చింది.

# మతమార్పడులకు వ్యతిరేకంగా రఘురాముడి గళం



ఏలూరు, ఏప్రిల్ 15

ఏపీ రాజకీయాల్లో రఘురామకృష్ణం రాజు ప్రత్యేకంగా నిలుస్తున్నారు. గత ఏడేళ్ల పాటు ఆయన పేరు పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తూ వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా పార్లమెంట్ సభ్యుడయ్యారు. కొద్ది రోజులకే ఆ పార్టీని విభేదించారు. మొన్నటి ఎన్నికలకు ముందు టిడిపిలో చివరి నిమిషంలో చేరి ఉండి శాసనసభ టికెట్ దక్కించుకున్నారు. ఎమ్మెల్యే గా గెలిచి డిప్యూటీ స్పీకర్ అయ్యారు. అయితే మతమార్పిడిల నిరోధం అనే అంశాన్ని తన రాజకీయ అజెండాగా మార్చుకున్నట్టు కనిపిస్తున్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయం నుంచి ఈ విషయంపై గళం ఎత్తారు ఆయన. ఇప్పుడు రాజ్యాంగబద్ధ పదవిలో ఉంటూ క్షేత్రస్థాయిలో హిందూ ధర్మ రక్షణ, మతమార్పిడుల అడ్డుకట్ట దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన వివాదాస్పదం అవుతున్నారు.తన సొంత నియోజకవర్గంలో శ్రీరామనవమినాడు జరిగిన పరిణామాలు గురించి తెలిసిందే. శ్రీరాముడి విగ్రహానికి పూలమాలలు వేసేందుకు వెళ్తున్న ఆయనపై దాడి జరిగింది. అయితే దీనిని హిందుత్వవాదులు ముక్తకంఠంతో ఖండించారు. రాజకీయ పార్టీలు సైతం స్పందించాయి. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఈ రామాలయ వివాదాన్ని సీరియస్ గా తీసుకున్న రఘురామకృష్ణంరాజు తన అజెండాను అమలు చేయడం ప్రారంభించారు. రాష్ట్రంలో వ్యవస్థీకృతంగా జరుగుతున్న మతమార్పిడులను రఘురామకృష్ణంరాజు మాఫియాగా అభివర్ణించారు. తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే పోరాటం చేయడం ప్రారంభించారు.రాష్ట్రంలో మతమార్పిడులు అనేవి గత కొన్నేళ్లుగా జరుగుతూ వచ్చాయి. పేదరికంతోపాటు అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని సాగుతున్న మార్పిడులపై రఘురామకృష్ణంరాజు గట్టిగానే దృష్టిపెట్టారు. గట్టి హెచ్చరికలు జారీచేశారు. అయితే రఘురామకృష్ణం రాజు రాజకీయ చర్యలను వ్యతిరేకించేవారు ఇప్పుడు ఈ మతమార్పిడిలపై ఆయన చేస్తున్న పోరాటంపై ఏం చేయాలో వారికి పాలు పోవడం లేదు. ఎందుకంటే భారతీయ జనతా పార్టీ విధానం కూడా అదే. పైగా కూటమి పార్టీలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారు రఘురామకృష్ణంరాజు. అయితే ఇప్పుడు ఈ మతమార్పిడులకు వ్యతిరేకంగా ఆయన తీసుకున్న గళం ఏపీలో విస్తరిస్తోంది. ప్రజల్లో ఆలోచన తెచ్చిపెడుతోంది. ఇప్పటివరకు రఘురామకృష్ణం రాజు అంటే రాజకీయ కోణంలో ఆలోచించిన వారే ఉండేవారు. అయితే రఘురామకృష్ణం రాజు పై కొంతమంది పాస్టర్లు బాహాటంగానే వ్యాఖ్యానించడం ఆయనకు హిందూ సమాజంలో మద్దతు పెరిగేందుకు దోహద పడిందిమతమార్పిడుల విషయంలో మరింత దూకుడుగా ముందుకు వెళ్లాలని రఘురామకృష్ణంరాజు నిర్ణయం తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాల తరహాలో ఏపీలో కూడా మతమార్పిడిల నిరోధక చట్టం తీసుకురావాలని డిమాండ్ ను రఘురామకృష్ణం రాజు బలంగా వినిపించడం ప్రారంభించారు. బలవంతంగా మతమార్పిడులను చేయడం, అందుకు ప్రలోభాలకు గురిచేయడం వంటి వాటిపై కఠినమైన చట్టాలను ప్రయోగించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇప్పటికే కూటమిలో కీలకంగా ఉన్నారు రఘురామకృష్ణంరాజు. పైగా రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారు. ఆపై కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ విధానం కూడా అదే. మరోవైపు రాష్ట్రంలో హిందూ ఓటు బ్యాంకు ను ఏకీకృతం చేయడంలో రఘురామకృష్ణంరాజు కీలక పాత్ర పోషిస్తున్నట్లు అర్థమవుతోంది. ఇది కూటమికి కలిసి వచ్చే అంశం గాను స్పష్టమవుతుంది. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై హిందూ వ్యతిరేక ముద్ర ఉ

# పాత, మోతలతో వైసీపీ నేతలు

శ్రీకాకుళం, ఏప్రిల్ 15,

సాధారణంగా రాజకీయాల్లో విమర్శలు కామన్. అయితే గతం మాదిరిగా సిద్ధాంతపరంగా పార్టీలో కొనసాగే వారు తక్కువ. కానీ ఒక పార్టీలో కొనసాగాలంటే ప్రత్యర్థి పార్టీ నేతపై తీవ్రస్థాయిలో విమర్శలు చేయాలి. అటువంటి పరిస్థితి నేటి రాజకీయాల్లో కొనసాగుతోంది. అయితే ఇప్పుడు అదే నేతలకు ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని ఇద్దరు మాజీ మంత్రులు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. గతంలో వారు కాంగ్రెస్ పార్టీలో కొనసాగినప్పుడు జగన్మోహన్ రెడ్డి పై చాలా కామెంట్లు చేశారు. ఆయన పై వ్యక్తిగత విమర్శలు కూడా చేశారు. ఇప్పుడు ఆ విమర్శలను గుర్తు చేస్తూ టిడిపి కూటమి జగన్మోహన్ రెడ్డిని ఇరకాటంలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. అయితే జగన్మోహన్ రెడ్డికి మించి ఓ ఇద్దరు మాజీ మంత్రులు చాలా బాధపడుతున్నారు. వారే బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సమయంలో జగన్మోహన్ రెడ్డి పై ధర్మాన తో పాటు బొత్స చాలా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని విభేదించి వైసీపీ ఏర్పాటు చేసుకున్నారు జగన్. ఆ సమయంలో చాలామంది నేతలు జగన్ వెంట అడుగులు వేశారు. కానీ బొత్స తో పాటు ధర్మాన కాంగ్రెస్ పార్టీలో ఉండిపోయారు. ఎందుకంటే అప్పటికే ధర్మాన కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రిగా వ్యవహరిస్తున్నారు. బొత్స సత్యనారాయణ అయితే పార్టీలో టాప్ 5 లో ఉండేవారు. పైగా ఉమ్మడి రాష్ట్రానికి పిసిసి అధ్యక్షుడిగా కూడా ఉండేవారు. అయితే ఈ ఇద్దరు నేతలు జగన్మోహన్ రెడ్డి పై చెయ్యని వ్యాఖ్యలు అంటూ లేవు. ఆయన వ్యాపారాలపై మాట్లాడారు. నేర ప్రవృత్తి పై వ్యాఖ్యలు చేశారు. దాదాపు వైసీపీ ఆవిర్భావం నుంచి 2014 ఎన్నికల వరకు ఈ ఇద్దరు నేతలు చేయని వ్యాఖ్యలు అంటూ లేవు. జగన్మోహన్ రెడ్డి వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టిడిపి రంగంలోకి దిగింది. మేం చెప్పే కంటే.. వైసీపీలో ఉన్న బొత్స, ధర్మానలు చెప్పినవి ఇవి అంటూ పాత మీడియా క్లిప్పింగులు తీసి మరి చూపిస్తున్నారు టిడిపి నేతలు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాత క్లిప్పింగులు తీసి వీరి విమర్శలను మీడియా ముందు ప్రదర్శించారు. అయితే ఇక్కడ తెలుగుదేశం పార్టీకి ఒక లక్ష్యం ఉన్నట్టు కనిపిస్తోంది. జగన్ వైఖరి గురించి సొంత పార్టీ వారి అభిప్రాయం చెప్పించే ప్రయత్నం ఒకటి కాగా.. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై జగన్ అనుమానపు చూపులు చూసేలా చేయాలన్నది ప్రణాళికగా కనిపిస్తోంది. ఇలా ఎలా చూసుకున్నా ఇప్పుడు జగన్ కంటే ధర్మాన, బొత్స ఇరకాటంలో పడుతున్నారు. ఒకవేళ జగన్మోహన్ రెడ్డి దీనిని వ్యక్తిగతంగా తీసుకుంటే మాత్రం తమ పొలిటికల్ లైఫ్ క్లోజ్ అవుతుందని భయపడిపోతున్నారు. అనుచరుల వద్ద ఇదే మాటలు చెప్పి వణికిపోతున్నారు.

===============

# దువ్వాడ స్థానంలో వాణికే అవకాశం



విజయనగరం, ఏప్రిల్ 15,

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దువ్వాడ శ్రీనివాస్ పై వేటు వేసింది. వ్యక్తిగత కుటుంబ వ్యవహార శైలితో పార్టీ ఆయనను దూరం పెట్టింది. అయితే ఆయన తిరిగి వైసీపీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ అవి వర్కౌట్ అయ్యేలా లేవు. ధర్మాన సోదరులతో పాటు దాదాపు వైయస్సార్ కాంగ్రెస్ నాయకులంతా దువ్వాడ శ్రీనివాసుని వ్యతిరేకిస్తున్నారు. సామాజిక వర్గ కోణంలో చూపి తమ్మినేని సీతారాం ద్వారా ప్రయత్నాలు చేశారు దువ్వాడ. కానీ ఆ ప్రయత్నలేవి వర్కౌట్ కాలేదు. దీనికి తోడు దువ్వాడ శ్రీనివాస్ వాణి ఇప్పుడు వైసీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తద్వారా దువ్వాడ శ్రీనివాస్ దూకుడుకు ఆమె బ్రేక్ వేసినట్టు కనిపిస్తున్నారు. జిల్లా పార్టీ పెద్దల ప్రోత్సాహంతోనే ఆమె యాక్టివ్ అయినట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితిని గమనించిన దువ్వాడ శ్రీనివాస్ వైసీపీ పెద్దలపై రగిలిపోతున్నట్లు సమాచారం. దువ్వాడ వాణి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చారు. ఒక విధంగా వాణి కుటుంబం వల్లే దువ్వాడ శ్రీనివాస్ కు ఆ పేరు వచ్చింది. టెక్కలి ఎంపీపీ తో పాటు జడ్పిటిసి గా కూడా ఉన్నారు వాణి. మొన్నటి ఎన్నికల్లో ఆమెకు ముందుగా టికెట్ ప్రకటించారు జగన్మోహన్ రెడ్డి. కానీ చివరి నిమిషంలో దువ్వాడ శ్రీనివాస్ కు ఇచ్చారు. అయితే ఎన్నికల అనంతరం దువ్వాడ కుటుంబంలో రేగిన వివాదం గురించి అందరికీ తెలిసిందే. అప్పట్లోనే వాణి జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. దువ్వాడ శ్రీనివాస్ లాంటి వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. అయితే ఆ నిర్ణయం ఆలస్యంగా తీసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. దువ్వాడ శ్రీనివాస్ పై వేటు వేశారు. అయితే తిరిగి పార్టీలోకి దువ్వాడ చేరుతానని ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ధర్మాన సోదరులపై మాత్రం అనుచిత వ్యాఖ్యలు తగ్గించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో దువ్వాడ శ్రీనివాస్ కు చెక్ చెప్పేందుకు దువ్వాడ వాణి రంగంలోకి దిగారు. దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన క్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు వాణికి అప్పగిస్తారని అంత ప్రచారం నడిచింది. కానీ అనూహ్యంగా పేరాడ తిలక్ కు ఇచ్చారు. అయినా సరే దువ్వాడ వాణి జిల్లా వైసీపీ పెద్దలతో మంచి సంబంధాలు నడుపుతూ వచ్చారు. అయితే టెక్కలిలో కింజరాపు అచ్చెనాయుడుకు వ్యతిరేకంగా ఆందోళనలు జరిపారని.. దిష్టిబొమ్మను దహనం చేశారని పోలీసులు పేరాడ తిలక్ ను అరెస్టు చేశారు. ఆ సమయంలో వైసీపీ నేతలు టెక్కలిలో ఆందోళన చేపట్టారు. పోలీస్ స్టేషన్ ఎదుట వాణి బైఠాయించారు కూడా. టెక్కలి వైసీపీలో మరోసారి దువ్వాడ శ్రీనివాన్ కు ఛాన్స్ ఇవ్వకూడదని.. ఆయనను తిరిగి పార్టీలో చేర్చకూడదని.. టెక్కలిలో తిలక్ ను గెలిపిస్తే నామినేటెడ్ పోస్టు వాణికి ఇస్తామన్న ఆఫర్ తోనే ఆమె యాక్టివ్ అయినట్లు తెలుస్తోంది. ఆమె సైతం దువ్వాడ శ్రీనివాసును పొలిటికల్ గా క్లోజ్ చేయాలని గట్టి సంకల్పంతో ఉన్నట్లు సమాచారం. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# డీలిమిటేషన్ లెక్క ఇదేనా

విజయవాడ, ఏప్రిల్ 15

నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఏప్రిల్ 16న డీలిమిటేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. బిల్లులో చేసిన ప్రతిపాదన ప్రకారం దేశవ్యాప్తంగా ఎంపీ సంఖ్య 850కి పెరగనుంది. లోక్‌సభ సీట్లతో పాటుగా రాష్ట్రాలలో ఎమ్మెల్యేల సీట్లు కూడా పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీలో ఎన్ని అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలు పెరుగుతాయనేదీ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 16వ తేదీన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుండటంతో ఈ అంశం ఇప్పుడు మరోసారి చర్చనీయాంశమైంది. నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో చేసిన ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాలలో లోక్‌సభ స్థానాలను 815 వరకు పెరగనున్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లోని లోక్‌సభ స్థానాల సంఖ్య 35 వరకు పెరిగే అవకాశం ఉంది. దీంతో లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850 వరకూ పెరగొచ్చని సమాచారం. ఇదే సమయంలో ఎంపీ సీట్లతో పాటుగా రాష్ట్రాలలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మెల్యే సీట్లు ఎంతకు పెరగవచ్చనేదీ ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సామర్థ్యం ప్రస్తుతం 175గా ఉంది. అయితే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏపీలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 175 నుంచి 263కు పెరుగుతుందని అంచనా. ప్రస్తుతం ఉన్న స్థానాలకు 88 సీట్లు అదనంగా పెరగవచ్చని తెలుస్తోంది. అలాగే మొత్తం శాసనసభ స్థానాలలో 87 సీట్లు మహిళలకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. లోక్‌సభ స్థానాల విషయానికి వస్తే ఏపీలో ప్రస్తుతం ఉన్న లోక్‌సభ సీట్ల సంఖ్య 25. డీలిమిటేషన్ తర్వాత ఈ సంఖ్య 37 లేదా 38కి పెరగవచ్చని అంచనా. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే ఇందులో 12 నుంచి 13 ఎంపీ సీట్లు మహిళలకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అలాగే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏపీలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే స్థానాల సంఖ్య కూడా పెరగనుంది. ప్రస్తుతం ఏపీలో 29 శాసనసభ స్థానాలు ఎస్సీలకు రిజర్వ్ చేశారు. అలాగే ఎస్టీలకు7 శాసనభ స్థానాలు కేటాయించారు. తిరుపతి, చిత్తూరు, బాపట్ల, అమలాపురం లోక్‌సభ స్థానాలను ఎస్సీలకు, అరకు లోక్‌సభ సీటును ఎస్టీలకు రిజర్వు చేశారు. అయితే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఈ సంఖ్య పెరిగేందుకు అవకాశం ఉంది. అలాగే మంత్రిమండలి సంఖ్య కూడా 26 నుంచి 39కి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

================

# పక్కా వ్యూహాలతో తమ్ముళ్లు..

విజయవాడ, ఏప్రిల్ 15,

తెలుగుదేశం పార్టీ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇప్పటివరకు అటాక్ అనేది ఆ పార్టీ స్ట్రాటజీ కాదు. రాజకీయ విమర్శలు వస్తే దానికి ధీటైన కౌంటర్ ఇవ్వడమే ఆ పార్టీ నేతలు చేసే పని. కానీ ఇటీవల పరిణామాలు చూస్తుంటే మాత్రం ముందే టిడిపి మంత్రులు అటాక్ చేయడం చూస్తుంటే మాత్రం ప్రత్యేక వ్యూహం ఉన్నట్టు అర్థమవుతుంది. జగన్ మావిగన్ రాజధాని ప్రతిపాదన తర్వాత రకరకాలుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. సరిగ్గా అదే సమయంలో మంత్రి కింజరాపు అచ్చెనాయుడు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా సెగలు పుట్టించాయి. అయితే ఆయన ఒక్కడే కాదు. ఆ తరువాత మంత్రి పయ్యావుల కేశవ్. అటు తరువాత మంత్రి వంగలపూడి అనిత, చివరకు నిమ్మల రామానాయుడు.. ఇలా అంతా వరుసగా మీడియా ముందుకు వచ్చి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుపెన్నడూ లేని విధంగా టిడిపి మంత్రులు ఈ తరహా అటాక్ చేయడం వైసీపీకి నిద్ర పట్టడం లేదు. సాధారణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎక్కువగా కౌంటర్ అటాక్ ఉంటుంది. దీనిపైనైనా మూకుమ్మడి దాడి ఆ పార్టీ పుణ్యమే. అది వారికి అలవాటైన విద్య కూడా. కానీ టిడిపి మాత్రం అలాంటి విమర్శలు వచ్చినప్పుడు వాటికి సమాధానం చెప్పడమే. అదేపనిగా దానిని లాగి బయటకు ప్రచారం చేయడం ఉండదు. కానీ ఫస్ట్ టైం టిడిపి మంత్రులు అటాక్ చేయడం ప్రారంభించారు. తండ్రి అధికారం కోసం జగన్మోహన్ రెడ్డి ఎంత ఆరాటపడ్డారు.. ప్రస్తుతం వైసీపీలో ఉన్న నేతలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి పై ఏవిధంగా మాట్లాడారు

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు పూర్తి మద్దతు

హైదరాబాద్ ఏప్రిల్ 15

మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాదికి అన్యాయం జరిగేలా ఉంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది

కేటీఆర్, హరీష్ రావులతో భేటీలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెల్లడించారు. తొలిసారి అధికారంలో ఉన్నప్పుడే అసెంబ్లీలో తీర్మనించామని గుర్తుచేసిన కేసీఆర్, ఆ బిల్లుకు రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు మద్దతు తెలపనున్నట్లు వెల్లడించారు. డీలిమిటేషన్ బిల్లులో పొందుపరిచిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాకే పార్టీ ఒక నిర్ణయానికి వస్తుందని కేసీఆర్ అన్నారు. ప్రస్తుతం లోక్సభలో దక్షిణాదికి 24% ఎంపీ సీట్లు ఉన్నాయని, అంతకంటే తగ్గకుండా 50% పెంచాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని కేసీఆర్ అభిప్రాయం. డీలిమిటేషన్ బిల్లు సమగ్రంగా పరిశీలించే వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని ఆదేశాలు ఇచ్చారు. ఇదే క్రమంలో 20న జగిత్యాల సభ, 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం గురించి కేసీఆర్ చర్చించినట్లు సమాచారం.

# కార్పొరేట్ జీహాదీలో కొత్త కోణాలు.

నాసిక్, ఏప్రిల్ 15,

మహరాష్ట్రని కుదిపేసిన నాసిక్ బీపీవో లైంగిక వేధింపుల అంశంలో పోలీసులు చాలా పక్కాగా వ్యవహరించారు. దాదాపు 150మంది వరకూ పనిచేస్తున్న ఆ ఃఖూలో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు రావడంతో నిజాన్ని నిర్ధారించుకోవడానికి పోలీసులు అండర్ కవర్ ఆపరేషన్ చేశారు. కొన్ని రోజులు అక్కడ పనిచేసి నిజాలు నిర్ధారించుకున్న తర్వాతే ఎఫ్ ఐఆర్ లు నమోదు చేశారు. మహరాష్ట్ర నాసిక్‌లోని మహిళా ఉద్యోగులపై వేధింపులు, ఉద్యోగ ప్రలోభాలు, మతపరమైన ఒత్తిళ్లు ఉన్నాయని ఆరోపణలు రావడం సంచలనం రేకెత్తించింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే తొమ్మిది లు నమోదు కాగా ఏడుగురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన వారిలో ఎక్కువ మంది ఓ మతానికి చెందిన వారుండటం, వారు బలవంతపు మతమార్పిడికి ప్రయత్నించారన్న ఫిర్యాదు రావడంతో విషయం సున్నితంగా మారింది. రైట్ వింగ్ రాజకీయ పార్టీలు ఇది లవ్‌జిహాద్‌లాగా కార్పోరేట్ జిహాద్ అని అభివర్ణించాయి. బలవంతపు మతమార్పిడిలకు కార్పోరేట్ ఆఫీసులను కూడా ఉపయోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే ఈ వ్యవహారం ముందుగా బయటకు వచ్చినప్పుడు.. విషయం సెన్సిటివ్ కావడంతో పోలీసులు చాలా జాగ్రత్తగా వ్యవహరించారు. ముందుగా విషయాన్ని నిర్ధారించుకున్న తర్వాతనే యాక్షన్‌లోకి దిగారు.

అసలు ఈ విషయంలో ఎప్పుడు బయటకు వచ్చిందంటే..టీసీఎస్ అనుబంధ ఃఖూలో పనిచేసే ఓ 20 ఏళ్ల హిందూ అమ్మాయి.. అక్కడ చేరిన కొన్నిరోజులకు తన మతపరమైన ఆచార వ్యవహారాలను మార్చుకుంది. ఆహార్యం, తన మతపరమైన గుర్తింపును మార్చుకునేందుకు ప్రయత్నించడంతో ఆమె తల్లిదండ్రులు ఆమె ప్రవర్తనపై అనుమానం వ్యక్తం చేశారు. ఆఫీసులోనే ఏదో జరుగుతోందని ఈ ఫిబ్రవరిలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. టాటా కన్సల్టెన్సీ సర్వీస్ చాలా పేరున్న కంపెనీ.. ఆ సంస్థలో వ్యవహారం కావడం.. విషయం చాలా సున్నితమైంది కావడంతో పోలీసులు జాగ్రత్తగా వ్యవహరించారు. అనుమానాన్ని నిర్ధారించుకునేందుకు టీసీఎస్ లో హౌస్‌కీపింగ్ స్టాఫ్‌గా కొంతమంది కానిస్టేబుళ్లు చేరారు. ఇందులో ఒకరిద్దరు మహిళా అధికారులు కూడా ఉన్నారని కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. దాదాపు 15 రోజులు అక్కడ నిఘా ఉంచి జరుగుతున్నది నిజమే అని నిర్ధారించుకున్నారు. 2026 మార్చి 25న ఒక మహిళా ఉద్యోగి డెలాలీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాను 2022 నుంచి 2026 వరకూ సహచరుల చేత లైంగిక దోపిడీ, మతపరమైన వేధింపులు ఎదుర్కొన్నానని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు, ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ముందుకు రావాలని కోరారు. దీంతో మరింత మరింత మంది బాధితులు బయటకు వచ్చారు కొద్ది రోజుల్లోనే కేసు పెద్దైంది. మొత్తం 9 ఎఫ్ ఐ ఆర్ లు నమోదయ్యాయి. 8మంది మహిళలు, ఓ పురుషుడు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులన్నీ లైంగిక వేధింపులు, అత్యాచారం, బలవంతపు సంబంధాలు, స్టాకింగ్, బెదిరింపులు, మతపరమైన ఒత్తిళ్లు, మార్పిడి ప్రయత్నాలు , మతంపై దూషణలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు.

ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఒకే మతానికి చెందిన వారు కావడంతో ఇది 'కార్పోరేట్ జిహాద్'గా మారింది. ఏడుగురు అరెస్ట్ చేయగా.. అరెస్టైన వారంతా ఃఖూలో టీమ్ లీడర్లు, హెచ్ ఆర్ అధికారులు ఉన్నారు వారంతా ఒకేమతానికి చెందిన వారు. అరెస్టైన వారిలో అసిఫ్ అంసారీ, షఫీ షేక్, షారుక్ ఖురేషీ, రజా మెమన్, తౌసిఫ్ అట్టార్, డానిష్ షేక్ ఉన్నారు. వీరితో పాటు.. ఉద్యోగినులు ఫిర్యాదు ఇచ్చినా కూడా పట్టించుకోని మహిళా ఏజీఎం ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో విషయం మతపరంగా మారిపోయింది. బీజేపీ దీనిని పక్కా ప్రణాళికతో చేసిన కార్పోరేట్ స్కాండల్ అంటోంది. నిందితుల తరపు లాయర్లు మాత్రం దీనిని అనవసరంగా సన్సేషనల్ చేస్తున్నారని.. విషయాన్ని పెద్దది చేసి చూపిస్తున్నారని కామెంట్ చేస్తున్నారు. ఆఫీసుల్లో జరిగిన సంభాషణల్లో వచ్చిన అభిప్రాయ భేదాలు, విభిన్న ఆలోచనలు, భావజాలల మధ్య అంతరాలే తప్ప.. బలవంతంగా ఏం జరగలేదని లాయర్లు చెబుతున్నారు. ఈ వ్యవహారాన్ని టీసీఎస్ చాలా సీరియస్‌గా తీసుకుంది. అరెస్టైన ఉద్యోగులందరినీ సస్పెండ్ చేసింది. ఈ వ్యవహారాన్ని తాము చాలా తీవ్రంగా తీసుకుంటున్నామని ప్రకటించింది. పని ప్రదేశంలో బలవంతాలను నిరోధించే జీరో టాలరెన్స్ కు తాము కట్టుబడి ఉన్నామని ఇలాంటి విషయాలను ఏమాత్రం ఉపేక్షించని చెప్పింది. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కూడా ఇది తీవ్రంగా విచారించదగ్గ విషయమని..దీనిపై సంస్థ ఆర్తి సుబ్రమణియన్‌తో విచారణ జరిపిస్తున్నామని ప్రకటించారు.

## మదనపల్లెలో కిలో టమాటా రూ.28

మదనపల్లె స్థానిక టమాటా మార్కెట్లో కిలో టమాటా ధర రూ.28గా నమోదైంది. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు సుమారు 174 మెట్రిక్ టన్నుల టమాటాలను మార్కెట్‌కు తీసుకువచ్చారు. స్థానిక వ్యాపారులు మొదటి రకం టమాటా 10 కిలోల బాక్స్‌ను రూ.280కి కొనుగోలు చేశారు. రెండవ రకం టమాటాలు రూ.210కి, మూడవ రకం టమాటాలు రూ.190కి అమ్ముడయ్యాయి. టమాటా ధరలు పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్
website : www.scr.indianrailways.gov.in

**Tender Notice No. B-E.29-TRD-TNDR-02-2026-27, Dt.: 10.04.2026** PUB/046

భారత రాష్ట్రపతి తరపున, ఈ క్రింద సంతకం చేసిన నేను, ఈ క్రింది పని కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నాను.

టెండర్ నెం: బి-ఇ29-టిఆర్‌డి-టిఎన్‌డిఆర్-02/2026-27 పని పేరు: BZA డివిజన్‌లో విశ్వసనీయత మెరుగుదల దృష్ట్యా ట్రామ్‌వే రకం OHEని సాంప్రదాయ రకం OHEగా మార్చడం సుమారు విలువ (రూ.): 6,99,25,313.06 బిడ్ సెక్యూరిటీ (EMD) (రూ.): 13,98,500.00/- పూర్తి చేసే కాలం: 12 నెలలు చివరి తేదీ: 06.05.2026 టెండర్ ఫారం ఖర్చు (రూ.): ఏమీ లేదు

పూర్తి వివరాలు మరియు షరతుల కోసం మా సైట్ "www.ireps.gov.in" ని సందర్శించండి. గమనిక; టెండర్ తెరిచే తేదీ సెలవుదినం అయితే, టెండర్ తదుపరి పనిదినం నాడు తెరవబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, టి.ఆర్.డి, విజయవాడ

**Tender Notice No. GR/E29/I/214, Dt.: 11.04.2026** PUB/047

చెల్లుబాటులో ఉన్న 'బి' గ్రేడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ లైసెన్స్ కలిగిన కాంట్రాక్టర్ల నుండి ఇ-టెండర్లు ఆహ్వానించబడ్డాయి.

భారత రాష్ట్రపతి తరపున, దక్షిణ మధ్య రైల్వే, చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, ఎలక్ట్రికల్ బ్రాంచ్, వ్యాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521 241, ఈ క్రింది పనుల కొరకు 11.05.2026 తేదీన 14-45 గంటల వరకు సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తోంది.

టెండర్ నెం: GR/E.29/1/214, తేది: 11.04.2026 వివరణ: విద్యుత్ ఆస్తులకు మెరుగుదలలు, శూన్య, శూన్యంసర్వీస్ భవనాల కోసం 2 నెం. 20KWp సౌరశక్తి ప్లాంట్ల ఏర్పాటు, 350 స్మార్ట్ ఎనర్జీ మీటర్ల కోసం ఆన్‌లైన్ పర్యవేక్షణ వ్యవస్థ మరియు WWS/GTPL వద్ద OH లైన్లను UG కేబుల్ లైన్లుగా మార్చడం. పరిమాణం: 01 పూర్తి చేసే కాలపరిమితి: 12 నెలలు టెండర్ విలువ (రూ.): 1,36,52,303.60/- (ఒక కోటి ముప్పై ఆరు లక్షల యాభై రెండు వేల మూడు వందల మూడు పాయింట్ ఆరు సున్నా పైసలు మాత్రమే). డిపాజిట్ చేయవలసిన బిడ్ సెక్యూరిటీ/ఎర్నెస్ట్ మనీ (రూ.): 2,73,100/- (రెండు లక్షల డెబ్బై మూడు వేల నూట రూపాయలు మాత్రమే). టెండర్ పత్రం ఖరీదు (రూ.): ఉచితం ఆఫర్ చెల్లుబాటు: టెండర్ తెరిచిన తేదీ నుండి 60 రోజులు టెండర్ రకం: వనుల టెండర్ IRGCC-2022 ద్వారా నిర్వహించబడుతుంది టెండరింగ్ విధానం: ఓపెన్ టెండర్ సింగిల్ ప్యాకెట్ ఒకే రకమైన పని: వర్తిస్తుంది బిడ్ ముగింపు సమయం & తేదీ: 11.05.2026 తేదీన 15-00 గంటలకు బిడ్ తెరిచే సమయం: 11.05.2026 తేదీన 15.15 గంటలకు టెండర్ పత్రం మరియు సవరణలు: టెండర్ పత్రం మరియు ఏవైనా మార్పులు/సవరణల కోసం http://www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.

టెండర్లు తెరిచే తేదీని సెలవు దినంగా ప్రకటించినట్లయితే, వాటిని తదుపరి పని దినాన అదే సమయాల్లో తెరుస్తారు.

చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, డబ్ల్యుడబ్ల్యుఎస్, గుంటుపల్లి

**e-Tender Notice Nos. C/E.29/Elec/M/SC/01/PA/OT/2026-27 Dt.: 13.04.2026** PUB/048

భారత రాష్ట్రపతి తరపున, ఈ క్రింద సంతకం చేసిన నేను, క్రింద ఇవ్వబడిన పని కొరకు 05.05.2026 తేదీన 15.00 గంటల వరకు ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నాను.

క్ర. సం. 01 ఇ-టెండర్ నెం.: etender No.C/E.29/Elec/M/SC/01/PA/OT/2026-27 etender No.E-M-SC-01-OT-2026-27 పని పేరు: సికింద్రాబాద్ డివిజన్ ఎలక్ట్రికల్ నిర్వహణ Department (i) Bhadrachalam road - గుంపు నియంత్రణ అభివృద్ధి చర్యలు మరియు అదనపు హోల్డింగ్ ప్రాంతం గోదావరి సమయంలో BDCR వద్ద Pushkarams- 2027 (ii) Bhadrachalam రోడ్డు - నీటి సరఫరా మెరుగుదలలు ప్రధాన మరియు రెండవ వాటి ఏర్పాటు ప్రవేశం B.O\T, PF షెల్టర్లు, వాహనం BDCR (iii) వద్ద పార్కింగ్ ప్రాంతం మొదలైనవి. Bhadrachalam road Infrastructure దృష్టిలో ఉంచుకుని BDCRలో అభివృద్ధి పనులు గోదావరి పుష్కరాలు- 2027 విద్యుత్ ఏర్పాట్లు. టెండర్ విలువ (రూ.): 6,20,88,629.90 EMD (రూ.): 12,41,800.00 CTF (రూ.): 0.00 పూర్తి చేసే కాలం: 6 నెలలు

1. టెండర్ షరతులు/ఇతర వివరాలు "www.ireps.gov.in" వద్ద IREPS వెబ్‌సైట్‌లోని టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి, వాటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, పాల్గొనవచ్చు మరియు ఏవైనా మార్పులు ఉంటే వాటిని వీక్షించవచ్చు.
2. టెండర్ నోటీసును సికింద్రాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్‌లోని సీనియర్ డిఈఈ (మెయింటెనెన్స్) కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శిస్తారు, దీనిని అన్ని పని దినాలలో చూడవచ్చు.
3. ఎటువంటి కారణం చెప్పకుండా టెండరును రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (పురుషుడు)/సికింద్రాబాద్

**No. NW/148/WIII/Tender Notice/2026-27. Date : 13.04.2026** PUB/049

భారత రాష్ట్రపతి తరపున, దక్షిణ మధ్య రైల్వే, నాందేడ్ సమన్వయ విభాగం సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ఈ క్రింది పనుల కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 టెండర్ నెం.: టి-202627-3-002 అధికారం: సమన్వయకర్త పని వివరణ: ADEN/AWB అధికార పరిధిలోని కాలువ మరమ్మతులు/విస్తరణ పనులు. (IRPSM ID నం. 11.04.31.24.4.53.001) టెండర్ విలువ (రూ.): 24105600.00 డిపాజిట్ చేయవలసిన బిడ్ సెక్యూరిటీ/ఎర్నెస్ట్ మనీ (రూ.): 482200.00 పూర్తి చేయడానికి పట్టే కాలం: తొమ్మిది నెలలు టెండర్ ఫారం ధర (రూ.):0

క్ర.సం.: 02 టెండర్ నెం.: టి-202627-3-003 అధికారం: సమన్వయకర్త పని వివరణ: ADEN/J అధికార పరిధిలోని కాలువ మరమ్మతులు/విస్తరణ పనులు. (IRPSM ID నం. 11.04.31.24.4.53.002) టెండర్ విలువ (రూ.): 16572600.00 డిపాజిట్ చేయవలసిన బిడ్ సెక్యూరిటీ/ఎర్నెస్ట్ మనీ (రూ.): 331500.00 పూర్తి చేయడానికి పట్టే కాలం: తొమ్మిది నెలలు టెండర్ ఫారం ధర (రూ.):0

క్ర.సం.: 03 టెండర్ నెం.: టి-202627-3-004 అధికారం: సమన్వయ వివరణ పని: ADEN/PAU అధికార పరిధిలోని సెస్ మరమ్మతులు/విస్తరణ పనులు. (IRPSM ID 11.04.31.24.4.53.004) టెండర్ విలువ (రూ.) లో: 24708240.00 డిపాజిట్ చేయవలసిన బిడ్ సెక్యూరిటీ/ఎర్నెస్ట్ మనీ (రూ.): 494200.00 పూర్తి చేయడానికి పట్టే కాలం: తొమ్మిది నెలలు టెండర్ ఫారం ధర (రూ.): 0

క్ర.సం.: 04 టెండర్ నెం.: టి-202627-3-005 అధికారం: సమన్వయకర్త వివరణ పని: నాందేడ్ డివిజన్ అంతటా అవసరమైన మేరకు 2 సంవత్సరాల కాలానికి హస్తకళాకారులు మరియు ఖలాసీల (మేస్త్రీ, వడ్రంగి, పెయింటర్, ప్లంబర్ మరియు నైపుణ్యం లేనివారు) బృందాలను సరఫరా చేయడం (సీనియర్ Sr.DEN/West/NED/వెస్ట్/ఎన్ఈడీ అధికార పరిధిలో). టెండర్ విలువ (రూ.) లో: 21762451.80 డిపాజిట్ చేయవలసిన బిడ్ సెక్యూరిటీ/ఎర్నెస్ట్ మనీ (రూ.): 435300.00 పూర్తి చేసే కాలం: ఇరవై నాలుగు నెలలు టెండర్ ఫారం ధర (రూ.):0

క్ర.సం.: 05 టెండర్ నెం.: టి-202627-3-006 అధికారం: సమన్వయకర్త వివరణ పని వివరాలు: హింగోలి-పూర్ణ-అకోలా సెక్షన్‌లోని హింగోలి స్టేషన్‌లో సరుకుల నిర్వహణ కోసం CSL-750మీ అదనపు లూప్ లైన్ ప్రతిపాదన. (IRPSM ID 11.04.16.25.3.53.001) టెండర్ విలువ (రూ.): 21755218.33 ఎర్నెస్ట్ మనీ (రూ.): 435200.00 పూర్తి చేసే కాలం: ఆరు నెలలు టెండర్ ఫారం ఖర్చు (రూ.):0

క్ర.సం: 01 టెండర్ నెం: T-202627-3-002 సారూప్య స్వభావం గల పని (50 లక్షలకు పైబడిన వ్యయం కోసం): జోనల్ పనులు మినహా ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని.

క్రమ సంఖ్య: 02 టెండర్ సంఖ్య: T-202627-3-003 ఇలాంటి స్వభావం గల పని (ఖర్చు 50 లక్షలకు పైబడిన వాటికి): జోనల్ పనులు మినహా ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని.

క్ర.సం: 03 టెండర్ నెం: T-202627-3-004 సారూప్య స్వభావం గల పని (50 లక్షలకు పైబడిన వ్యయం కోసం): జోనల్ పనులు మినహా ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని.

క్ర.సం: 04 టెండర్ నెం: T-202627-3-005 ఇదే విధమైన పని (50 లక్షలకు పైబడిన వ్యయంతో): ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని (జోనల్ పనులతో సహా)/మానవ వనరుల సరఫరా.

క్రమ సంఖ్య: 05 టెండర్ సంఖ్య: T-202627-3-006 ఇలాంటి స్వభావం గల పని (ఖర్చు 50 లక్షలకు పైబడిన వాటికి): ట్రాక్ నిర్వహణ పనితో సహ ఏదైనా రైల్వే ట్రాక్ పని.

పైన పేర్కొన్న అన్ని టెండర్లు 08.05.2026న 15:00 గంటలకు ముగుస్తాయి.

A 060 Sr.DEN/Co-ord/Nanded

మరిన్ని టెండర్ నిబంధనలు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి,
https://www.ireps.gov.in
లేదా
www.scr.indianrailways.gov.in
వెబ్‌సైట్‌ను సందర్శించండి

# జనసేనలోకి తోట చంద్రశేఖర్



హైదరాబాద్, ఏప్రిల్ 15,

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో భేటీ అయ్యారు. దీంతో తోట చంద్రశేఖర్ మళ్లీ జనసేన పార్టీలో చేరబోతున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి. తోట చంద్రశేఖర్ 2019 ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ తరఫున పోటీచేసి ఓటమిపాలయ్యారు. అనంతరం చంద్రశేఖర్ బీఆర్ఎస్‌లో చేరి ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే.ఏపీ రాజకీయాల్లో మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్ ఎపిసోడ్ తెరపైకి వచ్చింది. అనూహ్యంగా చంద్రశేఖర్ జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాశంగా మారింది. తోట చంద్రశేఖర్ మంగళగిరిలోని జనసేన పార్టీ ఆఫీసులో పవన్ కళ్యాణ్‌తో సమావేశం అయ్యారు. కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్న ఆయన.. ఉన్నట్టుండి పవన్ కళ్యాణ్‌ను కలడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.. తోట మళ్లీ జనసేన పార్టీలో చేరబోతున్నారనే ప్రచారం మొదలైంది.తోట చంద్రశేఖర్ మహారాష్ట్ర కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. 2008లో ఆయన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఆదిత్య హైజింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కొనసాగారు. అనంతరం రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు.. 2009 ఎన్నికల సమయంలో ప్రజారాజ్యం పార్టీ స్థాపనలో కీలకపాత్ర పోషించారు. జనసేన పార్టీలో కూడా కీలకంగా వ్యవహరించారు. చంద్రశేఖర్ మెగా బ్రదర్స్‌కు అత్యంత సన్నిహితుడిగా కొనసాగారు. కానీ ఆ తర్వాత వైఎస్సార్‌సీపీలో చేరిన చంద్రశేఖర్ 2014 ఎన్నికల్లో ఏలూరు ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు.చంద్రశేఖర్ మళ్లీ జనసేన పార్టీలో చేరగా.. పవన్ కళ్యాణ్ ఆయనకు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించారు. 2019 ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి జనసేన తరఫున ఎమ్మెల్యేగా పోటీచేసిన తోట ఓడిపోయారు. తోట చంద్రశేఖర్ మూడేళ్ల క్రితం బీఆర్ఎస్ పార్టీలో చేరగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్ బాధ్యతలు అప్పగించారు. తద్వారా ఏపీలో కీలకంగా మారిన కాపులను తమవైపు తిప్పుకోవచ్చని కేసీఆర్ భావించారు. కానీ 2023 చివర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. ఆ తర్వాత నుంచి చంద్రశేఖర్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఇప్పుడు మళ్లీ ఆయన పవన్ కళ్యాణ్‌ను కలవడతంతో జనసేన పార్టీలోకి వస్తారంటూ ఊహాగానాలు మొదలయ్యాయి.అయితే తోట చంద్రశేఖర్ పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారా.. రాజకీయ కారణాలు ఉన్నాయా అనేది క్లారిటీ లేదు. చాలాకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్న చంద్రశేఖర్ పవన్ కళ్యాణ్‌ను వెళ్లి జనసేన పార్టీ కార్యాలయంలో కలవడంతో, ఆయన జనసేన పార్టీలోకి రీ ఎంట్రీ ఇస్తారనే చర్చ మొదలైంది. ఈ రాజకీయ ఊహాగానాలపై తోట చంద్రశేఖర్ స్పందించాల్సి ఉంది.చంద్రశేఖర్ పవన్ కళ్యాణ్‌ను కలవడం పట్ల జనసేన సానుభూతి పరులు స్పందిస్తున్నారు. 2024 ఎన్నికలకు ముందు చంద్రశేఖర్ పార్టీని వీడకుండా ఉండుంటే.. గుంటూరు జిల్లాలో ముఖ్య నాయకుడిగా, లోక్ సభ ఎంపీగా అయ్యుండేవారని చెబుతున్నారు. ఆయన తిరిగి పార్టీలోకి వస్తే మంచిదేనని, ఒకవేళ ఇది మర్యాదపూర్వక కలయిక అయినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని అంటున్నారు. తోట చంద్రశేఖర్‌కు చెందిన టీవీ ఛానెల్ వైసీపీకి అనుకూలంగా మారుతుందనే భావన కలుగుతోందని.. ఇలాంటి టైంలో ఆయన పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారా లేదా వ్యూహాత్మకంగా కలిశారా అనేది తెలియాల్సి ఉందని జనసేన లీగల్ వ్యవహారాలు చూసే శాంతి ప్రసాద్ సింగలూరి కామెంట్ చేశారు.

# సౌత్ పై ఎల్ నినో ప్రభావం

చెన్నై ఏప్రిల్ 15,

ఈ ఏడాది భారత్‌లోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. నైరుతి రుతుపవనాల రాకపై ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం చూపే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ ప్రాథమిక అంచనా వేసింది. దీని కారణంగా అయితే ఈశాన్య, దక్షిణ, ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని తాజాగా విడుదల చేసిన తొలి దశ నివేదికలో పేర్కొంది.సాధారణంగా జూన్ 1న కేరళను తాకే రుతుపవనాలు సెప్టెంబర్ 3వ వారం వరకు కొనసాగుతాయి. గత రెండేళ్లుగా వర్షపాతం సమృద్ధిగా ఉన్నప్పటికీ, ఈసారి ఎల్‌నినో ప్రభావంతో మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో వర్షాలు తగ్గవచ్చని అధికారులు భావిస్తున్నారు. రుతుపవనాల చివరి దశ నాటికి ఎల్‌నినో మరింత బలపడే అవకాశం ఉన్నప్పటికీ, వర్షాలు కురవడానికి కూడా సానుకూల పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు కర్ణాటకలో వర్షపాతం మిశ్రమంగా ఉండనుంది. కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ, మరికొన్ని చోట్ల సాధారణం కంటే తక్కువ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. తెలంగాణలో ఉత్తర తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలకు లోటు లేదని అంచనా వేయగా.. దక్షిణ తెలంగాణలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయి. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, మధ్య కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అధిక వర్షాలు కురస్తాయని అంచనా వేశారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో సాధారణ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యంతో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అయితే విశాఖపట్నం, అనకాపల్లి, ఉభయ గోదావరి జిల్లాలు, బాపట్ల, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, రాయలసీమలోని కడప, అన్నమయ్య జిల్లాల్లో మాత్రం వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండవచ్చని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.భారత్‌లో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ప్రైవేట్ వాతావరణ అంచనా సంస్థ స్కైమెట్ ఇటీవల వెల్లడించింది. ముఖ్యంగా జూన్ నుండి సెప్టెంబర్ వరకు కొనసాగే నైరుతి రుతుపవనాల కాలంలో, రెండో భాగంలో ఎల్ నినో ప్రభావం బలంగా ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. దీనివల్ల వర్షాలు తగ్గుముఖం పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. సాధారణంగా ఈ నాలుగు నెలల కాలంలో దీర్ఘకాలిక సగటు వర్షపాతం 868.6 మి.మీ ఉండాలి, కానీ ఈసారి అందులో కేవలం 94 శాతం మాత్రమే వర్షాలు కురిసే అవకాశం ఉందని సంస్థ అంచనా వేసింది.భారత్‌లో ఏడాది పొడవునా నమోదయ్యే మొత్తం వర్షపాతంలో దాదాపు 70 శాతం కేవలం ఈ నైరుతి రుతుపవనాల ద్వారానే లభిస్తుంది. దేశ జీడీపీకి వెన్నెముకగా నిలిచే వ్యవసాయ రంగానికి ఈ వర్షాలు అత్యంత ప్రాణాధారం. మన దేశ జనాభాలో సగానికి పైగా ప్రజలు నేటికీ జీవనోపాధి కోసం నేరుగా వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నందున, వర్షపాతంలో స్వల్ప తగ్గుదల కూడా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉంది.రైతులకు అత్యంత కీలకమైన ఖరీఫ్ సాగు సాధారణంగా జూన్, జూలై నెలల్లోనే ప్రారంభమవుతుంది. ఈ సమయంలో నైరుతి రుతుపవనాలు సరైన సమయానికి రావడం, దేశవ్యాప్తంగా త్వరగా విస్తరించడం పంటల దిగుబడికి చాలా అవసరం. సాధారణంగా జూన్ 1న లేదా జూన్ మొదటి వారంలో కేరళను తాకే ఈ రుతుపవనాలు, జూలై 15 నాటికి ఉత్తరాది సహా దేశంలోని అన్ని రాష్ట్రాలకు విస్తరిస్తాయి. అయితే, ఎల్ నినో ప్రభావం వల్ల ఈ విస్తరణలో గానీ, వర్షాల తీవ్రతలో గానీ మార్పులు వచ్చే అవకాశం ఉండటంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది.

=================

# వివాదాల మంగ్లీ....

హైదరాబాద్, ఏప్రిల్ 15,

కొంతమందికి ఫేమ్ వచ్చిన తర్వాత దానిని కాపాడుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు. మరికొందరేమో అడ్డగోలుగా అడుగులు వేసి పరువు తీసుకుంటారు. ఈ జాబితాలో సింగర్ మంగ్లీ ముందు వరుసలో ఉన్నట్టు కనిపిస్తోంది. ఇటీవల కాలంలో ఆమె పేరు మార్మోగినట్టు మరో సెలబ్రిటీ పేరు మారుమోగలేదంటే ఆమె ఎన్ని వివాదాలలో చిక్కుకుందో అర్థం చేసుకోవచ్చు.ఆ మధ్య తన పుట్టినరోజు పార్టీ జరిగినప్పుడు మాదక ద్రవ్యాలు తీసుకున్నట్టు ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఎస్ఓటి పోలీసులు దాడులు కూడా చేశారు. కొన్ని శాంపిల్స్ సేకరించారు. ఆ తర్వాత మంగ్లీ ఒక సెల్ఫీ వీడియో విడుదల చేసింది. అందులో చెప్పడం జరిగింది.. తీసుకోవడం జరిగింది అనే మాటలు తప్ప.. అధికారికంగా మంగ్లీ క్లారిటీ ఇవ్వలేదు. ఇచ్చిన స్క్రిప్ట్ పాఠం లాగా చదివింది అంతే. ఈ కేసు ఇప్పటికీ విచారణలో ఉంది.దీనికంటే ముందు బావిలోనే బల్లి పలికే అనే పాట వివాదంలో చిక్కుకుంది. ఓ భాషలో పాపులర్ అయిన పాటను మక్కికి మక్కి దించారని.. చివరికి ట్యూన్స్ కూడా అవే వాడారని ఆరోపణలు వినిపించాయి. దీనిపై మంగ్లీ స్పందించలేదు. సోషల్ మీడియాలో ఇప్పటికి ఈ పాట గురించి చర్చ జరుగుతూనే ఉంది..ఇటీవల కాలంలో బాలీవుడ్ లో ఓ సినిమా పాట పాడిన మంగ్లీ.. తీవ్రమైన వివాదంలో చిక్కుకుంది. ఆ పాటను ఆ చిత్రం నుంచి తొలగించారు. మంగ్లీ క్షమాపణలు కూడా చెప్పింది. ఇప్పటికీ ఈ పాట సంబంధించిన కేసు జాతీయ మహిళా కమిషన్ విచారణ పరిధిలో ఉంది.ఇవన్నీ జరిగిన తర్వాత మంగ్లీ కొద్దిరోజులుగా నిశ్శబ్దంగా ఉంది. ఇప్పుడు ఆమె పేరు మళ్లీ మీడియాలో వినిపిస్తోంది. పైగా మంగ్లీ, ఆమె సోదరుడు శివ దర్శకుడు వేణు ఊడుగుల మీద పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయి. మైక్రో ఫైనాన్స్ పేరుతో.. అధిక వడ్డీ.. లాభాలు ఇస్తామని మంగ్లీ, శివ, వేణు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారట. ఈ నేపథ్యంలో డబ్బులు ఇచ్చినవారు తిరిగి ఇవ్వాలని కోరితే



దౌర్జన్యానికి దిగుతున్నారట. అంతేకాదు ఓ న్యాయవాదిని కారుతో గుద్ధి చంపుతామని బెదిరిస్తున్నారట. దీంతో అతడు వాళ్ళ బెదిరింపులు తట్టుకోలేక పోలీసులను ఆశ్రయించాడు. పంజాగుట్ట పోలీసులు మంగ్లీ, ఆమె సోదరుడు, దర్శకుడు వేణు మీద కేసులు నమోదు చేశారు.ఇక అప్పట్లో శ్రీకాళహస్తి గుడిలో మంగ్లీ తన ప్రైవేట్ పాట కోసం షూట్ నిర్వహించింది. దీనిపై రకరకాలుగా విమర్శలు వినిపించాయి. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంగ్లీ ఓ నామినేటెడ్ పదవిలో ఉంది. అప్పట్లో వైసిపి అధికారంలో ఉంది కాబట్టి శ్రీకాళహస్తిలో ఆమెకు పాట షూట్ చేసుకునే అవకాశం వచ్చిందని విమర్శలు వినిపించాయి. ఇలా చెప్పుకుంటూ పోతే మంగ్లీ మీద ఎన్నో ఆరోపణలు.. ఎన్నో విమర్శలు. సెలబ్రిటీ అయిన తర్వాత వాళ్ళు ఏమైనా మానవాతీతులా.. ఈ ప్రశ్నకు మంగ్లీ కచ్చితంగా సమాధానం చెప్పాలి

# రంగారెడ్డిలో భారీగా పెరగనున్న ఎంపీ స్థానాలు

హైదరాబాద్, ఏప్రిల్ 14,

లో క్‌సభ స్థానాల సంఖ్యను ప్రస్తుతమున్న 550 నుంచి 850కి పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81కి సవరణలు చేయనున్నారు. ఈ పునర్విభజన వల్ల తెలంగాణలో లోక్‌సభ స్థానాల సంఖ్య 17 నుంచి 26 లేదా 27కు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా జనాభా అధికంగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్త ఎంపీ స్థానాలు ఏర్పడనున్నాయి. 33 శాతం మహిళా రిజర్వేషన్ల అమలుతో.. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ నుంచి కనీసం 9 మంది మహిళలు లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించనున్నారు.భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో చారిత్రాత్మక మార్పునకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే సంకల్పంతో పాటు, పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు లోక్‌సభ స్థానాల సంఖ్యను భారీగా పెంచాలని నిర్ణయించింది. ప్రస్తుతం లోక్‌సభ గరిష్ఠ సభ్యుల సంఖ్య 550 ఉండగా.. 2011 జనాభా లెక్కల ప్రకారం.. ఆ సంఖ్యను 850కి పెంచేలా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇందులో రాష్ట్రాల వాటా 815 కాగా.. కేంద్ర పాలిత ప్రాంతాలకు 35 స్థానాలను కేటాయించనున్నారు.ఈ పునర్విభజన బిల్లు ప్రక్రియ వల్ల తెలంగాణ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలు ఉండగా.. కొత్త లెక్కల ప్రకారం ఇవి 26 లేదా 27కు పెరిగే అవకాశముంది. అసెంబ్లీ స్థానాలు ప్రస్తుతం 119 ఉండగా.. అదనంగా 60 సీట్లతో 179కి చేరే అవకాశం ఉంది. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుంటే.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జనాభా పరంగా దేశంలోనే 17వ స్థానంలో ఉంది. ఫలితంగా గ్రేటర్ హైదరాబాద్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లోనే అదనంగా 3 నుంచి 4 కొత్త లోక్‌సభ స్థానాలు ఏర్పడనున్నాయి.దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా ఉన్న మల్కాజిగిరితో పాటు సికింద్రాబాద్, హైదరాబాద్, భువనగిరి స్థానాలను విభజించి కొత్త నియోజకవర్గాలను ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలను విభజించి అదనంగా మరో రెండు స్థానాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతమున్న మెదక్, జహీరాబాద్‌లకు తోడు మరొక కొత్త స్థానం రానుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ విభజన ద్వారా అదనంగా ఒక స్థానం ఏర్పడనుంది. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ఒకటి లేదా రెండు కొత్త స్థానాలు వచ్చే సూచనలున్నాయి.ప్రస్తుతం తెలంగాణ నుంచి లోక్‌సభలో ఇద్దరు మహిళలు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే 33 శాతం రిజర్వేషన్లు అమల్లోకి వస్తే.. 2029 ఎన్నికల నాటికి ఈ సంఖ్య కనీసం 9కి చేరనుంది. గత ఎన్నికల్లో ప్రధాన పార్టీలు మహిళలకు తక్కువ టికెట్లు కేటాయించినప్పటికీ.. భవిష్యత్తులో ప్రతి పార్టీ కచ్చితంగా 9 మంది మహిళా అభ్యర్థులను బరిలోకి దించాల్సి ఉంటుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఖమ్మం, కరీంనగర్ వంటి జిల్లాల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉండటం విశేషం. కాగా, ఈ పునర్విభజన ప్రక్రియ 2026-27 నాటి జనాభా లెక్కల ఆధారంగా జరిగే అవకాశం ఉందని.. అప్పటికి నియోజకవర్గాల సరిహద్దులు మారిపోయి సరికొత్త రాజకీయ సమీకరణాలు తెరపైకి వస్తాయని పొలిటికల్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పులు మహిళల గొంతు పార్లమెంటులో మరింత బలంగా వినిపించడానికి దోహదపడతాయని అంటున్నారు.

# పూజల పేరిట రూ.10 లక్షల మోసం?

## ప్రధానోపాధ్యాయుడు రిమాండ్‌కు

మహబూబాబాద్: ఏప్రిల్ 14,

మహబూబాబాద్ జిల్లాలో పూజల పేరుతో డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులో ఒక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని పోలీసులు రిమాండ్‌కు తరలించిన ఘటన వెలుగులోకి వచ్చింది. స్టేషన్ గుండ్రాతి మడుగు కు చెందిన జాడ్సోడ్ ప్రతాప్, రాజోలు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఈ మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2025 సంవత్సరంలో తునగర్ నాగేశ్వరరావు అనే వ్యక్తి వద్ద పూజలు నిర్వహిస్తానని చెప్పి రూ.10 లక్షలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అనంతరం ఆ మొత్తాన్ని విరాళంగా ప్రకటిస్తే మరిన్ని విరాళాలు వస్తాయని నమ్మబలికి ఒప్పందం కుదుర్చుకుని మోసం చేసినట్లు బాధితుడు ఆరోపిస్తున్నాడు.తరువాత ఆ డబ్బులతో ఖమ్మం పట్టణంలో ఒక ఫ్లాట్ కొనుగోలు చేసినట్లు కూడా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇదే విధంగా పూజల పేరిట మరికొంతమందిని మోసం చేసినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.ఈ వ్యవహారంపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం కురవి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్టు సమాచారం.

# శ్రీహరి అరెస్టును ఖండించిన ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్

మాజీ ముఖ్యమంత్రి జగన్ గారి సి.పి.ఆర్.ఒ శ్రీహరి అరెస్టును ఎన్టీఆర్ జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ కక్షసాధింపుల నేపథ్యంలోనే శ్రీహరి పై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరుగుతోందని విమర్శించారు. సోషల్ మీడియా లో పోస్ట్ చేసిన ఫోటోల ఆధారంగా చిత్తూరులో కేసు నమోదు చేసి, నేడు పోలీసులు శ్రీహరిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.

ప్రజాస్వామ్యంలో అభిప్రాయాలను వ్యక్తపరచడం ప్రతి ఒక్కరి హక్కు అని, ఆ హక్కును అణచివేయడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించడం సరైంది కాదని పేర్కొన్నారు. వైస్సార్సీపీ నేతలు, కార్యకర్తలపై ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రజలు తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు.ఈ అరెస్టును తక్షణమే వెనక్కి తీసుకొని, శ్రీహరి ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రైతులను ముంచేస్తున్న నకిలీ విత్తనాలు

హైదరాబాద్, ఏప్రిల్ 15,

రైతన్న నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని అక్ర మ విత్తన వ్యాపారులు మళ్లీ పడగ విప్పుతున్నారు. ప్రభుత్వం కఠినంగా నిషేధించిన హెచ్‌టీబీటీ లేదా 'గ్లైసిల్' పత్తి విత్తనాలు మార్కెట్‌లో గుట్టుచప్పుడు కాకుండా అమ్ముడవుతున్నాయి. గత ఏడాదితో పోలి స్తే ఈ సీజన్‌లో వీటి వాడకం దాదాపు 25 నుంచి 30 శాతం వరకు పెరిగినట్టు వ్యవసాయరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. నిషేధిత విత్తనాలు ప్రధానంగా పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయి. మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల మీదుగా భారీ గా గ్లైసిల్ విత్తనాలు రాష్ట్రంలోకి వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా, ఎన్టీఆర్, గుంటూ రు జిల్లాల పరిసర ప్రాంతాల నుంచి ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు ఈ విత్తనాల రవాణా యథేచ్ఛగా సాగుతున్నది. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు ప్రాంతం నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోకి కూడా అక్రమంగా విత్తనాలు



చేరుతున్నాయి. అధికారుల దాడుల్లో కొంతమేర విత్తనా లు పట్టుబడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో విక్రయాలు మాత్రం ఆగడం లేదని సమాచారం. గ్లైసిల్ పత్తి విత్తనాలను ప్రభుత్వం నిషేధించింది. అయితే ఏంటట.. అంటూ వ్యాపారులు హెచ్‌టీబీటీ అని పిలిచే ఈ పత్తి విత్తనాలను మార్కెట్‌లో గుట్టుచప్పుడు కాకుండా అమ్ముతున్నారు. అంతేకాదు ఈ సీజన్‌లో ఈ విత్తనాల వాడకం 30 శాతం వరకు పెరిగింది! మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల నుంచి రాష్ట్రంలోకి భారీగా గ్లైసిల్ పత్తి విత్తనాలు అక్రమంగా రవాణా అవుతున్నాయి. గ్లైసిల్ విత్తనాలకు వాడే గ్లైఫోసేట్ రసాయనం కార ణంగా నేలలో ఉండే 'నైట్రోజన్ ఫిక్సింగ్' బ్యాక్టీరియా సుమారు 40 శాతం వరకు తగ్గిపోతున్నట్లు నిపుణులు చెబుతున్నా రు. దీనితో భూమి నిస్సారంగా మారుతున్నది. భవిష్యత్తులో పంటలు పండక భూములన్నీ ఎడారిగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక, మహారాష్ట్రలో గడ్డి మందుపై నిషేధం లేకపోవడంతో అక్కడి నుంచి కొంతమంది తెచ్చి ఇక్కడి రైతులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. ప్రారంభంలో కలుపు నివారణ ఖర్చు త గ్గుతుందని రైతులు భావించినప్పటికీ, మూ డేండ్ల తర్వాత భూమి నిస్సారంగా మారడంతో ఖర్చు ఎకరాకు రూ. 10,000 నుంచి రూ.15,000 వరకు పెరుగుతున్నది. గ్లైఫోసేట్ వంటి ఘాటైన రసాయనాల వల్ల నేలలోని మేలు చేసే సూక్ష్మజీవులు నశించి భూమి నిస్సారంగా మారుతుంది. భవిష్యత్తులో పంటలు పండని ఎడారిగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పంటలపై స్ప్రే చేసే కలుపు సంహారక మందుల వల్ల గాలి కాలుష్యం పెరిగి, వాటిని పీల్చే రైతులు, కార్మికుల ఊపిరితిత్తులు దెబ్బతింటాయని చెబుతున్నారు. చర్మ వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం పొంచి ఉన్నద ని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అనుమతి లేని విత్తనాలను అమ్మడం, వాడటం చట్టప్రకారం నేరం. పట్టుబడితే జరిమానాలతోపాటు జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందిఇప్పటికైనా మన నేలను కాపాడుకోవడం ప్రభుత్వంతోపాటు మనందరి బాధ్య త. భూదేవిని రక్షించాలంటే అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గ్లైసిల్ విత్తనాల మూలాలను అణచివేయాలి. అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతులు కూడా తక్షణ లాభాల కంటే నేల ఆరోగ్యాన్ని ముఖ్యంగా భావించాలి. వ్యవసాయశాఖ సమన్వయంతో సరిహద్దుల వద్ద నిఘా పెంచి, గ్రామాల్లో గ్లైసిల్ వాడకం వల్ల కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉ ంది. గ్లైసిల్ విత్తనాలకు వాడే గ్లైఫోసేట్ రసాయనం కారణంగా నేలలో ఉండే 'నైట్రోజన్ ఫిక్సింగ్' బ్యాక్టీరియా సుమారు 40 శాతం వరకు తగ్గిపోతున్నట్టు నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రజారోగ్యానికి ముప్పు

ఈ విత్తనాలకు వాడే రసాయనాలు, పంటపై పిచికారీ చేసే మందుల వల్ల వ్యవసాయ కార్మికుల్లో శ్వాసకోశ, చర్మ సంబంధిత వ్యాధులు 20 శాతంపైగా ఎక్కువగా నమోదవుతున్నాయని ప్రాథమిక అధ్యయనాలు చెబుతున్నాయి.

నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కేసులేగ్లైసిల్ పత్తి విత్తనాలు, గ్లైఫోసేట్ వంటి నిషేధిత గడ్డి మందులు వాడటం వల్ల భూసారం దెబ్బతింటుంది. అవి మనుషుల ఆరో గ్యానికి కూడా ప్రమాదకరం. రైతు లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే నాణ్య మైన పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలి. నిషేధిత విత్తనాలు వాడితే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. మేము తనిఖీలు నిర్వహిస్తున్నాం అని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నప్పటికీ, అవి చిన్నపాటి వ్యాపారులకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ దందా వెనుక ఉన్న అసలైన పెద్దలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా వేల ఎకరాల్లో గ్లైసిల్ పత్తి సాగవుతున్నట్టు అంచనా ఉన్నా, చర్యలు మాత్రం నామమాత్రంగానే ఉన్నాయని రైతులు అంటున్నారు. నాణ్యమైన విత్తనాలు వేసుకున్న రైతులు సకాలంలో పత్తి పంటను కోయగా, గ్లైసిల్ విత్తనాలు వాడిన రైతుల పంట మాత్రమే ఆలస్యంగా చేతికి వచ్చిందని చెబుతున్నారు. దీంతోపాటు మహారాష్ట్రలో గడ్డి మందుపై నిషేధం లేకపోవడంతో అక్కడి నుంచి తెచ్చి ఇక్కడి రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నట్టు తెలిసింది.

# అన్న తమ్ముళ్లు కేబినెట్ లో ఉంటే తప్పేంటీ... జగ్గారెడ్డి కొత్త లాజిక్..

మెదక్, ఏప్రిల్ 15, (

మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం డబ్బులు లేకుంటే రాజకీయం లేదని పేర్కొన్నారు. అదే సమయంలో కేబినెట్ విస్తరణకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. ఇక తనకు పీసీసీ పదవి ఇవ్వాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా జగ్గారెడ్డి స్పందించారు. రాష్ట్ర రాజకీయాలు, మంత్రి పదవులు, ఎన్నికల్లో ధన ప్రవాహం సహా అనేక అంశాలపై గాంధీ భవన్ వేదికగా మీడియాతో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. మంత్రి పదవులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన జగ్గారెడ్డి.. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరికీ కేబినెట్‌లో చోటు ఉండాలన్నారు. మంత్రి పదవి కావాలంటూ గత కొన్ని రోజులుగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పట్టుబడుతున్న వేళ.. జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రివర్గంలో కొనసాగిస్తూనే.. ఆయన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కూడా మంత్రి పదవి ఇవ్వాలని జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ కేబినెట్‌లో ఉంటే తప్పేంటని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తాను ఇదే చెప్తానని స్పష్టం చేశారు. ప్రస్తుత సమయంలో డబ్బులు లేకుండా రాజకీయం లేదని జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరు డబ్బు పెడితే వాళ్లే నాయకులు అవుతున్నారని చెప్పారు. ఒక ఎమ్మెల్యేగా గెలవాలి అంటే రూ.100 కోట్లు ఖర్చు అవుతున్నాయని పేర్కొన్నారు. ఇక తనను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడిగా నియమించాలని ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా జగ్గారెడ్డి స్పందించారు. ఆయన




మాట్లాడుతూ ఫ్లోలో పీసీసీ చీఫ్ జగ్గారెడ్డి అని అన్నారనని.. అది కూడా ఏ 3 ఏళ్లకో 4 ఏళ్లకో అన్నట్లు చెప్పారని వెల్లడించారు. ఇప్పుడు అది చర్చ కాదని కొట్టిపారేశారు. ఇక పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ కొనసాగవచ్చని తెలిపారు. గ్రామాల్లో రెడ్డిలు, బీసీలు కలిసి ఉంటామని.. కలిసి పని చేస్తామని జగ్గారెడ్డి క్లారిటీ ఇచ్చారు. అదే సమయంలో పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ పేరును తానే ప్రతిపాదించానని.. రెడ్లు అంతా సపోర్ట్ చేస్తేనే ఆయన పీసీసీ చీఫ్ అయ్యారని జగ్గారెడ్డి తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో తాము అంతా కలిసే ఉన్నామని.. తమ బంధాన్ని చెడగొట్టొద్దని జగ్గారెడ్డి హితవు పలికారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి ఓసీ అని.. ఆ పార్టీ అధ్యక్షుడు ఓసీ అని పేర్కొన్న జగ్గారెడ్డి.. అప్పుడు ఎవరూ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. 10 ఏళ్ల ఎవరైనా దళితుడిని సీఎం ఎందుకు చేయలేదని అడిగారా అని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్‌కు మీడియా భయపడిందని జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# 43 డిగ్రీలు దాటిన ఎండలు

నల్గొండ, ఏప్రిల్ 15,

తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. ఏప్రిల్ నెల సగం కూడా గడవకముందే భానుడు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. సాధారణంగా మే నెలలో ఉండే ఎండలు ఇప్పుడు ఏప్రిల్‌లోనే కనిపిస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అత్యధికంగా 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే ఐదు రోజుల్లో ఎండలు 45 డిగ్రీలు దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ప్రజలకు జాగ్రత్తలు సూచించారు. తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. ఏప్రిల్ మధ్యలోనే ఎండలు ఇలా ఉంటే మే నెల పరిస్థితి ఏంటని ప్రజలు భయపడిపోతున్నారు. తీవ్రమైన ఎండలకు తోడు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తూ ఉపశమనం పొందుతున్నారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం.. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్‌ను దాటి నమోదయ్యాయి. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత మొదలవుతుండగా.. మధ్యాహ్నం 12 తర్వాత బయటకు రావాలంటే బెంబేలెత్తాల్సిన పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అడవి దేవులపల్లి మండలంలో అత్యధికంగా 43.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. జగిత్యాల జిల్లా కోరుట్లలో 43.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. ఆ తర్వాత నిర్మల్ 43.3 డిగ్రీల సెల్సియస్, నిజామాబాద్ 43.3, ఆదిలాబాద్ 43.2, సిద్దిపేట 42.9, కామారెడ్డి 42.8, కరీంనగర్ 42.8, మంచిర్యాల 42.8, సిరిసిల్ల 42.8, సంగారెడ్డి 42.8, గద్వాల 42.7, ఆసిఫాబాద్ 42.7, నాగర్ కర్నూల్ 42.7, పెద్దపల్లిలో 42.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు రికార్డయినట్లు చెప్పారు. మరో ఐదు రోజుల పాటు ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైగా నమోదవుతాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. గత కొద్దిరోజులుగా విపరీతంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.



తీవ్రమైన ఎండలు ఉంటున్న నేపథ్యంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటికి రావొద్దని కోరారు. 'ప్రజలందరూ ఉదయం 6 నుండి 10 గంటల వరకు మీ మీ పనులను ముగించుకుని ఇంటివద్దే ఉండడం శ్రేయస్కరం. తప్పని పరిస్థితులలో బయటికి వచ్చినట్లయితే.. తల మీద టోపీ, లేదా టవల్, లేదా మరేదైనా వస్త్రాలు ఉపయోగించడం అవసరం, సురక్షితం కూడా. ఈ విధమైన చర్యలు తీసుకొనట్లైతే ఎండదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉంటుంది. చాలా మంది ఎండదెబ్బ తగిలి అస్వస్థతలకు గుర్తవుతున్నారు. ఈ మధ్య మేం గ్రామాలలో పర్యటించినప్పుడు కూడా ఈ విషయాలు మా దృష్టికి వచ్చాయి. ఎండదెబ్బకి ఎవరు కూడా గురికాకూడదు.. అది అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం కూడా పంచాయత్ రాజ్ శాఖ నుంచి మేజర్ గ్రామ పంచాయతీలలో, మండల కేంద్రాలలో చలివేంద్రాలు పెట్టి గ్రామాలలో కాని పట్టణాలకు కానీ వచ్చే వారికి మంచి నీరు అందించే లక్ష్యంతో మా పంచాయత్ రాజ్ కమిషనర్ ద్వారా జిల్లా పంచాయతి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.' అని సీతక్క వెల్లడించారు.

# కాసులు కురిపిస్తున్న ఓపెన్ బార్లు

హైదరాబాద్, ఏప్రిల్ 15,

మామూళ్ళ మత్తులో అధికారులు తూగుతుండగా మద్యం దుకాణ వ్యాపారులు ఇష్టారీతిగా దందా కొనసాగిస్తూ భారీ స్థాయిలో వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతున్నారు. నిబంధనలను పక్కనబెట్టి వైన్స్ మాఫియా పెట్రేగిపోతుంది. రామచంద్రపురం మండల పరిధిలో వైన్స్ షాపుల చుట్టూ జరుగుతున్న అక్రమాలు రోజురోజుకూ బహిరంగ రూపం దాల్చుతున్నాయి. పార్కింగ్ పేరుతో చూపిస్తున్న ప్రదేశాలు పూర్తిస్థాయి ఓపెన్ బార్లుగా మారిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాహనాల్లో కూర్చొని మద్యం సేవించడం, కార్ల దగ్గరకే మద్యం సరఫరా చేయడం వంటి ఘటనలు నిత్యకృత్యంగా మారినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్లను ఆసరాగా చేసుకుని ఓపెన్ ప్లేస్లలో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు. మ్యాచ్ల వీక్షణ పేరుతో టేబుళ్లను, కుర్చీలు ఏర్పాటు చేసి బహిరంగంగా మద్యం సేవనానికి అవకాశం కల్పిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో రాత్రివేళల్లో పెద్ద ఎత్తున గుంపులుగా చేరి హంగామా చేస్తున్నట్లు చెబుతున్నారు. కొన్ని వైన్స్ షాపులు పర్మిట్ గదుల పరిమితులను పట్టించుకోకుండా పెద్ద హాళ్లు ఏర్పాటు చేసి భారీ సంఖ్యలో మద్యం ప్రియులను కూర్చోబెడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది నిబంధనలకు విరుద్ధం. భారీ స్థాయిలో షెడ్లను ఏర్పాటు చేసి



మినీ బార్లుగా తీర్చిదిద్ది మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేగాకుండా పార్కింగ్ స్థలాల్లో కార్లలోనే మద్యం సేవించడం, షాప్ సిబ్బంది కార్ల దగ్గరకే వెళ్లి మద్యం అందించడం బహిరంగంగా కొనసాగుతుంది. ఇది చట్టాలను బహిరంగంగా ఉ ల్లంఘించడమేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం యజమానులు ధనార్జనే ధ్యేయంగా ఇష్టారీతిగా అమ్మకాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం వ్యాపారులు బహిరంగంగా అక్రమాలకు పాల్పడుతున్నాఅబ్కారీ శాఖ షరా మామూళ్ళే అన్నట్లుగా వ్యవహరిస్తోంది. నెలవారీగా సంబంధిత అధికారులకు పెద్ద ఎత్తున మామూళ్ళు అందుతున్నాయని, అందుకే మద్యం దుకాణాల వైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులతో పాటు ఎక్సైజ్, పోలీసు అధికారులు వెంటనే ప్రత్యేక తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాటేస్తున్న వాయు కాలుష్యం

మహబూబ్ నగర్, ఏప్రిల్ 15,

రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామ సమీపంలోని స్పాంజ్ ఐరన్ పరిశ్రమ మళ్లీ జవసత్వాలు పుంజుకుంది. అయితే, ఆ పరిశ్రమ పునఃప్రారంభం స్థానిక ప్రజల పాలిట శాపంగా మారింది. కాలుష్య కోరల్లో చిక్కుకున్న గ్రామస్తులు, తండాల ప్రజలు తమ ప్రాణాలను కాపాడాలంటూ గగ్గోలు పెడుతున్నారు. గతంలో రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహించే ఈ కంపెనీ, ఇప్పుడు బరితెగించి పగలు, రాత్రి తేడా లేకుండా కార్యకలాపాలు సాగిస్తోంది. చిమ్మే నల్లటి పొగ ఆకాశాన్ని కమ్మేస్తుంటే, రసాయన వ్యర్థాలు భూగర్భ జలాలను విషతుల్యం చేస్తున్నాయి. రసాయన వ్యర్థ జలాలు భూమిలోకి ఇంకిపోవడంతో తాగే నీరు కలుషితమవుతోంది. పొలాల్లో బూడిద పేరుకుపోవడంతో పంటలు పండక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కలుషితమైన గడ్డిని మేసి, విషపూరిత నీటిని తాగి పశువులు అకాల మరణం పాలవుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు మౌనం వహించడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయని గ్రామస్థులు ఆరోపిస్తు న్నారు. నిబంధనలను తుంగలో తొక్కి కంపె నీ నడుపుతున్నా పట్టించుకోకపోవడం వెను క స్థానిక ప్రజాప్రతినిధుల హస్తం ఉందనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యం కంటే తమ స్వార్థమే ముఖ్యమనుకుంటున్న నాయకుల తీరుపై ప్రజలు నిప్పులు చెరుగుతున్నారు. మా పిల్లలు ఊపిరి పీల్చుకోవడానికి భయపడుతున్నారు. అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదు. ఈ కంపెనీ వెనుక ఉన్న పెద్ద తలకాయలు ఎవరో తేలాలని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ శాఖ నిబంధనలు ఇప్పలపల్లి ఐరన్ కంపెనీకి వర్తించవా? కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) కళ్లు మూసుకుందా? అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కంపెనీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు. కంపెనీ యాజమాన్యం తీరు మారుతుందా? లేక అధికారులు ఇప్పటికైనా నిద్ర మేల్కొంటారా? అసలు ఈ కంపెనీ ఆగడాల వెనుక ఉన్న ఆ రాజకీయ నేతలు ఎవరు?

==============================

# కామిడి జీవన్ రెడ్డిని పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ (భారత శక్తి)ఏప్రిల్ 15:

జనగామ నియోజకవర్గం మద్దూరు మండల్ సలక్పూర్ గ్రామానికి చెందిన చెందిన ఏ ఎం సి వైస్ చైర్మన్ కామిడి



జీవన్ రెడ్డి సతీమణి కామిడి అరుణ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సలక్పూర్ లోని వారి నివాసానికి వెళ్లి జీవన్ రెడ్డి ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకొని పట్టుదలతో ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి:న్యాయమూర్తి బి.సౌజన్య

సంగారెడ్డి, ఏప్రిల్ 15 (భారత శక్తి న్యూస్):

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం గిరిజన బాలుర న్యాయ కళాశాల నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య, న్యాయ అవగాహన సదస్సు నిర్వహించటం జరిగినది.

ఈ న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య హాజరై మాట్లాడుతూ డా. బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ మేధావిగా న్యాయ కోవిదుడుగా ప్రజాస్వామ్యవాదిగా స్త్రీల హక్కుల పరిరక్షకుడిగా ప్రజా హక్కుల పరిరక్షకుడిగా కార్మిక హక్కుల రక్షకుడిగా న్యాయశాఖ మంత్రిగా ఎనలేని సేవలను భారతదేశానికి అందిస్తూ రాజ్యాంగ సభ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా ఆయన



రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, అనే మూల సూత్రాలను దేశానికి అందించిన మహానీయుడిని ఆదర్శంగా తీసుకొని గొప్ప గొప్ప చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు.

అదేవిధంగా పలు చట్టాల పైన విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేకంగా బాలల సంరక్షణ చట్టం, ఫోక్సో చట్టం, సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, బాల కార్మిక నిరోధక చట్టం భారత రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులువిధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరికైనా న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.

ఈ అవగాహన సదస్సులో బి.సౌజన్య కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, సంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి

జనగామ (భారత శక్తి )ఏప్రిల్ 15:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గ్రామపంచాయతీ కార్యాలయంలో వారి ఫోటోకు గ్రామ సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఆయన జీవిత విశేషాలు, సమానత్వం కోసం చేసిన పోరాటం, భారత రాజ్యాంగ నిర్మాణంలో చేసిన గొప్ప సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశలను ముందుకు నడిపించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువజన నాయకులు, మహిళలు, మన గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అందరూ సంకల్పించారు.



# వేడిగాలులపై అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15(భారత శక్తి) జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సాధారణ స్థాయికి మించి 1.5డిగ్రీల నుండి 3.5డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నదని, జిల్లాలో వచ్చే వారం రోజుల పాటు వేడి గాలులు (హీట్‌వేవ్) ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు.

పట్టణాలు, గ్రామాలు, ట్రాఫిక్ కూడళ్ల వద్ద అవసరమైన ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, రెడ్‌క్రాస్ వంటి సేవా సంస్థలను భాగస్వామ్యం చేయాలని సూచించారు.

చలివేంద్రాల్లో ప్రజలకు తాగునీటితో పాటు ఓఆర్ఎస్ ( ) ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

ప్రజలు తగినంత నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో ఉన్న వారు మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

జిల్లాలో హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్‌ను అత్యవసరంగా సిద్ధం చేసి



అమలు చేయాలని, ప్రదేశాల వారీగా వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ వెబ్‌సైట్ ద్వారా నిరంతరం పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు.

అలాగే, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు అప్రమత్తంగా ఉండాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, డీహైడ్రేషన్ చికిత్సకు అవసరమైన ఔషధాలను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# కొమురయ్యకు 'దళితరత్న' పురస్కారం

ములుగు జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 15 (భారత శక్తి): ములుగు జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త ఎనగందుల కొమురయ్య కు 'దళిత రత్న' అవార్డు లభించింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ ద్వారా ములుగు డివిజన్ అధ్యక్షుడిగా 2016లో కొత్త జిల్లాలు ఏర్పడిన అనంతరం భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షుడిగా, 2017లో నూతన జిల్లాగా ఏర్పడిన ములుగు జిల్లా అధ్యక్షుడిగా దళితులు,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను గుర్తించి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి 2026 హైదరాబాదులోని రవీంద్ర భారతిలో మంగళవారం జయంతి ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కో చైర్మన్ లు దొమ్మాటి సుదర్శన్ బాబు, అల్లిబిల్లి మహేందర్ ల చేతిలో మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దుర్మార్టి సుదర్శన్ బాబు ఈ గౌరవాన్ని



కల్పించారు. తన చేసిన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులకు షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ నాయకులు సీనపల్లి కొమరయ్య, మనోహర్, రాష్ట్ర నాయకులు ఎర్ర చంద్రమౌళి లకు అవార్డు గ్రహీత ఎనగందుల కొమురయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ కార్పొరేషన్ సీడ్స్ విత్తనాలే వాడాలి: విత్తనాభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి

కరీంనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 15(భారతశక్తి):

జిల్లాలో రాబోయే వానకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు విత్తన కొరత లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం సమావేశ మందిరంలో విత్తన డీలర్లు, సహకార సంఘాల సీఈఓలు, ఎఫ్‌పీఓలు, ఏఆర్ఎస్‌కే ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో విత్తన సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లా లో తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ సంబందించిన గోదాములను



మెడికల్ కాలేజీ కీ బదిలీ చేయడం వల్ల గత 3 సంవత్సరాల నుండి జిల్లాలోని రైతులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో వెంటనే ప్రభుత్వం నుంచి రంగపేట వద్ద 8 ఎకరాల భూమి మంజూరు చేపించి ఆధునికరణతో కూడిన విత్తన శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. వానాకాలం మన సీడ్స్ కార్పొరేషన్ యూనిట్ ను రంగాపేటకు మార్చి నాణ్యమైన విత్తనాలను ఉమ్మడి జిల్లా రైతులకు సరఫరా చేస్తామని తెలియజేశారు.

రైతుల వద్దే ఉత్పత్తి పరీక్షల తర్వాతే పంపిణీ చేస్తామన్నారు.

తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ పనితీరును వివరిస్తూ, మన రైతులు పండించిన విత్తనాలనే సేకరించి, వాటిని అధునాతన ల్యాబ్‌లలో పరీక్షించి, నాణ్యత నిర్ధారణ తర్వాతే తిరిగి రైతులకు సాగు కోసం అందిస్తున్నట్లు ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీలకు దీటుగా ప్రభుత్వ విత్తనాల నాణ్యత ఉంటుందని భరోసా ఇచ్చారూ. ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్నారకల్లో ప్రధానంగా బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 జీ+వా 27356 రకాలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

దొడ్డు రకాలు కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010 నిల్వ ఉంచినట్లు తెలిపారు.

వీటితో పాటు భూసారాన్ని పెంచే పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుమును పిల్లిపెసర రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డీలర్లు ఎట్టి పరిస్థితులో సంస్థ విత్తనాలు అమ్మాల్సిందే చెప్పారు.

సహకార సంఘాలు, ఏఆర్ఎస్‌కే కేంద్రాల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కేవలం రాయితీపై ఇచ్చే విత్తనాల విక్రయానికే పరిమితం కాకుండా, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల విత్తనాలను విక్రయించాలని ఆదేశించారు. లైసెన్స్ ఉన్న ప్రతి డీలర్ తప్పనిసరిగా ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను తన దుకాణంలో ఉంచాలని, రైతులకు వాటిని ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాలో సాగు అంచనాలను వివరించారు.

సాగు విస్తీర్ణం

సుమారు 2.8 లక్షల ఎకరాలు (వరి)విత్తనాలకు 60వేల క్వింటాళ్ళు అవసరం.ప్రభుత్వ లక్ష్యం కనీసం 25 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను సర్కారు ద్వారా సరఫరా చేయడం. డీలర్లు, రైతుల హక్కుల పరిరక్షణ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నూతన విత్తన చట్టం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. "రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా రక్షణ కల్పించడంతో పాటు, నిజాయితీగా వ్యాపారం చేసే డీలర్ల హక్కులను కూడా ఈ చట్టం కాపాడుతుంది" అని ఆయన వివరించారు. అందరూ సమన్వయంతో పనిచేసి వానకాలాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కోటి మంది రైతులను కోటీశ్వరాలను చేయాలనే సంకల్పం మన మహిళ సంఘాల తోనే సాధ్యం కాబోతుందని, అలాగే మహిళ సంఘాలు మన సీడ్ వ్యాపారము లోకి రావాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, జిల్లా వ్యవసాయ అధికారి శ భాగ్యలక్ష్మి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్ జిల్లా సహకార అధికారి సీడ్ కార్పొరేషన్ మేనేజర్ రాజీవ్ కుమార్ కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ విష్ణు వర్ధన్ రెడ్డి, మనకొండూరు ఎంసీ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు ,విత్తన అధికారులు శ్రీకాంత్, మౌనిక వివిధ మండలాల నుంచి వచ్చిన డీలర్లు, ఎఫ్‌పీఓ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.



జనగామ (భారత శక్తి)ఏప్రిల్ 15: తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్లు వేగవంతం చేయాలని,నాణ్యత పాటించాలని ఆదేశిస్తూ ఆయా జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిశీలనలు చేపడుతున్నారు.అందులో భాగంగానే జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దేవరుప్పుల మండలకేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించారు. గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని,ఇండ్ల నిర్మాణం,నీరు,కిటికీల అమరిక, ప్లాస్టరింగ్,విద్యుత్ వంటి తదితర పనులను త్వరగా పూర్తి చేయాలని,నాణ్యమైన సామాగ్రి ఉపయోగించాలని,తెలంగాణ శాశ్వత నివాసి అయి ఉండి,దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుందని,ఇసుక కొరత రాకుండా చూడాలని,లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.అలాగే లబ్దిదారులతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు ఎన్ని విడతల్లో డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారికి ఎదురౌతున్న సమస్యలను ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్,ఆయా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జావేద్ మృతి పట్ల టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 తీవ్ర విచారం

## స్నేహశీలి, ఆత్మీయ నేస్తం జావేద్ : టిడబ్ల్యూజేఎఫ్ హెచ్2843 జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రెస్ క్లబ్ కమిటీ

ఖమ్మం బ్యూరో, (భారత శక్తి), ఏప్రిల్ 15: సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం సిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో టిడబ్ల్యూజే హెచ్ 2843 యూనియన్ నాయకులు అండ్ ప్రెస్ క్లబ్ కమిటీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జావేద్ స్నేహశీలి అని, ఆత్మీయ నేస్తమని, అందరితో సోదరుభావంతో, కుటుంబంలో ఒక వ్యక్తిగా అన్నా అని అడిగిన వెంటనే అక్కున చేర్చుకునే ఆప్తమిత్రుడుగా ఉండే దావీదు మరణం పట్ల టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 యూనియన్ నాయకులు, ప్రెస్ క్లబ్ కమిటీ జావిద్ మరణం తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి రాజకీయ భవిష్యత్తు కలిగిన నాయకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం అన్నారు.జావేద్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

మెదక్, ఏప్రిల్ 15 (భారత శక్తి న్యూస్):

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజురు పత్రాలు లబ్ధిదారులకు మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అందించారు.అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గూడు లేక కుటుంబం తల దాచుకోవడానికి నాన్న ఇబ్బందులు పడుతున్నందున దశలవారీగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడం జరిగిందని, ప్రతి పేదవాడు సొంత ఇంటి నిర్మాణాన్ని చేసుకొని వారి కలను సాఫల్యం చేయడం కోసం ఈ మాత్రమే కార్యక్రమానికి ప్రభుత్వం ద్వారా స్వీకరించటం జరిగిందని, భవిష్యత్తులో కూడా దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరి ప్రభుత్వ పథకాల మంజూరి ప్రభుత్వం ద్వారా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో,కౌడిపల్లి మండల అధికారులు, బి



ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సారా రామ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎంపిటిసిలు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ప్రాణాలు అమూల్యం

## రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

### ఎస్ యూ లో అరైవ్ అలైవ్ పై అవగాహన

కరీంనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 15(భారతశక్తి):

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీలో లి'అరైవ్ అలైవ్'లి రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూ, మున్సిపల్, రవాణా శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా వారోత్సవాల 3వ



రోజు కార్యక్రమానికి జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హాజరయ్యారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, ఈ నెల 13 నుండి 18 వరకు కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం యువతే ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరమని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ లి'డిఫెన్సివ్ డ్రైవింగ్'లి అలవాటు చేసుకోవాలని సూచించారు.

మానవ తప్పిదాలే కారణం

హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అపసవ్య మార్గాల్లో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.

గణాంకాలు:

జిల్లాలో గతేడాది 200 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించగా, అందులో ద్విచక్ర వాహనదారులే ఎక్కువ. పోలీసుల కఠిన చర్యల వల్ల ప్రమాదాల రేటు 17 శాతం తగ్గింది. ప్రభుత్వ ప్రోత్సాహం ఈ పథకం కింద ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో రూ. 1.5 లక్షల వరకు ఉచిత నగదు రహిత చికిత్స అందుబాటులో ఉంది. హిట్ అండ్ రన్ బాధితులకు కూడా ఆర్థిక సాయం అందుతుంది.

రహ వీర్ పథకం: ప్రమాదం జరిగిన 'గోల్డెన్ అవర్'లో బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి ప్రభుత్వం రూ. 25 వేల బహుమతి అందజేస్తుంది.

అనంతరం విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు మరియు ర్యాగింగ్ నిరోధక చట్టాలపై సిపి అవగాహన కల్పించారు. డ్రగ్ ఫ్రీ యూనివర్సిటీగా శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, తమ విద్యాలయ ప్రాంగణం డ్రగ్ ఫ్రీగా ఉందని, ర్యాగింగ్ నిరోధానికి ప్రత్యేక కమిటీ పనిచేస్తోందని తెలిపారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు క్యాంపస్ అంతటా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ప్రతిజ్ఞ, హెల్మెట్ల పంపిణీ:

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు విద్యార్థులకు యూనివర్సిటీ వీసీ ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి స్టేషన్ అధికారి ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, రిజిస్ట్రార్ సతీష్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తుల భద్రతకు పెద్ద పీట

## -కొండపైన ఎస్పీఎఫ్ సిబ్బందికి సీపీఆర్, ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణ

భారత శక్తి జిల్లా ప్రతినిధి (యాదాద్రి భువనగిరి)ఏప్రిల్ 15: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల భద్రత ప్రథమ లక్ష్యమని ఎస్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు అన్నారు. తెలంగాణ ఎస్పీఎఫ్ డిజి స్వాతి లక్రా ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట దేవస్థాన భద్రతా విభాగానికి చెందిన ఎస్పీఎఫ్ సిబ్బందికి బుధవారం కొండపైన సీపీఆర్ మరియు ఫైర్ ఫైటింగ్ అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించే విధానం, సీపీఆర్ పద్ధతులు మరియు ప్రాథమిక చికిత్సపై సిబ్బందికి నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిఈఓ నవీన్ కుమార్, ఎస్సై రవికుమార్, సిబ్బంది నందు నాయక్, మురళి, కురుమూర్తి, పాండు, శ్రీకాంత్ రెడ్డి, సిద్ధులు, మహేష్, అనిల్, లక్ష్మణ్, దేవస్థానం సిబ్బంది సుధాకర్, బాలరాజు, హోంగార్డ్స్ విజయ్, మమత, వైద్య బృందం, అగ్నిమాపక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రిని కలిసిన మున్సిపల్ చైర్మెన్ వేముల నాగలక్ష్మి

జగిత్యాల, ఏప్రిల్ 15 (భారతశక్తి ప్రతినిధి ):

ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించిన తర్వాత మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో ఈ ఎన్నికలలో విజయం సాధించిన చైర్మన్ వేముల నాగలక్ష్మి రాజేష్ దంపతులను మరియు గెలుపొందిన కౌన్సిలర్లను, గెలుపుకు సహకరించిన కార్యకర్తలను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగలక్ష్మి రాజేష్ దంపతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారికి రాబోయే రోజులలో ధర్మపురి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని మరియు ధర్మపురిలో పర్యటిస్తానని హామీ ఇచ్చారు.



# భక్తులను నిలువునా ముంచుతున్న వర్తక సంఘం

-40 ఏళ్లుగా కొండపైన పాతుకుపోయిన వ్యాపారులు

- నామమాత్రపు కిరాయితో దేవస్థానానికీ నష్టం

- వెంటనే కొండపైన షాపులకు వేలం వేయాలని బిజెపి డిమాండ్

భారత శక్తి జిల్లా ప్రతినిధి (యాదాద్రి భువనగిరి)ఏప్రిల్ 15: గత 40 ఏళ్లుగా కొండపైన వర్తక సంఘం పేరుతో దుకాణాలు నడుపుతూ అడ్డగోలు ధరలతో ఇటు భక్తులను, అటు నామమాత్రపు కిరాయి చెల్లిస్తూ దేవస్థానాన్నీ నిలువునా ముంచుతున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య అన్నారు. బిజెపి యాదగిరిగుట్ట పట్టణ శాఖ ఆధ్వర్యంలో కొండపైన వర్తక సంఘం విషయమై బుధవారం ఆలయ ఈవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాదూరి అచ్చయ్య మాట్లాడుతూ కొండపైన దుకాణాలన్నీ కూడా 40 ఏళ్లుగా కేవలం ఒక వర్గం చేతిలో మాత్రమే ఉన్నాయని, వీటిని టెండర్ వేయకుండా రాజకీయ బలంతో, డబ్బు బలంతో అడ్డుకొని అతి తక్కువ కిరాయితో వర్ధక సంఘం వారు షాపులు నడుపుతున్నారని తెలిపారు. ఈ దేవస్థానం హిందువుల అందరిదీ అని మీ అయ్య జాగీరు కాదని కొండపైకి వచ్చేటటువంటి భక్తులను దోపిడీ చేసే విధంగా వారి వ్యవహారం ఉందని పేర్కొన్నారు. కొండపైన దేవస్థానం ఉద్యోగులకు రిటైర్మెంట్ ఉంది కానీ వర్తక సంఘానికి మాత్రం లేదని, తాతలు తండ్రులు కొడుకులు అన్నట్టు తరతరాలుగా వారే కొండపైన దుకాణాలను నిర్వహిస్తున్నారని విమర్శించారు. అలాగే కొండపైన ఎలాంటి టెండర్ ఉన్నా కూడా వీరు బయట వ్యక్తులను రానీయకుండా గుత్తాధిపత్య మార్కెట్ ను సృష్టించి బయటి వారిని భయభ్రాంతులకు గురి చేసే విధంగా వీళ్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వానికి మద్దతుగా ఉంటూ వారికి లంచాలు ఎరగా వేస్తూ దుకాణాలను రెన్యువల్ చేసుకుంటూ వస్తున్నారని తెలిపారు. కొండపైన కొబ్బరి కాయ 100 రూ.లు, వాటర్ బాటిల్ 40 రూ.లకు అమ్ముతూ



భక్తులను దోచుకుంటున్నారని, గుట్ట పట్టణంతో పాటు మండలంలో కొన్ని వందల మంది నిరుద్యోగ యువకులు 10000 జీతానికి పట్నం పోయి పని చేయాల్సిన పరిస్థితి ఇక్కడ ఉందని, వీళ్ల మాత్రం సబ్ లీజుల పేరుతో నెలకు 50000 తీసుకొని వీళ్ళు పబ్బం గడుపుతున్నారని తెలిపారు. ఈ వర్తక సంఘంలో నిజమైన పేదలు ఎవరన్నా ఉంటే వారికి మినహాయింపు ఇస్తాం కానీ తక్షణమే అట్టి సంఘాన్ని రద్దు చేసి వేలం నిర్వహించడం ద్వారా దేవస్థానానికి కొన్ని కోట్లలో ఆదాయం వస్తుందని, వర్తక సంఘం రద్దు చేయని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, మండల మాజీ అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఆకుల చంద్రమౌళి, పట్టణ కార్యదర్శులు దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యం, ఆలేటి కర్ణ, సురేష్, సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, మిర్యాల కృష్ణ ,బోడ బుచ్చిబాబు ,బండకింది సాయి, సూదగాని ప్రశాంత్, విజయ్, శ్రీనాథ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు ఉద్యోగ జేఏసి వినతి

## 17న నల్ల బ్యాడ్జిల ధర్నాకు అనుమతి కోరాం

## ఉద్యోగ జే ఎ సి జిల్లా చైర్మన్ దారం



కరీంనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 15(భారతశక్తి): జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ను ఉద్యోగ జేఏసీ జిల్లా నాయకులు ఏప్రిల్ 17న నల్ల బ్యాడ్జీలతో భోజన విరామంలో చేపట్టే ధర్నాకు అనుమతి కోరుతూ వినతిపత్రం అందజేశారు.

బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వివరించారు. నల్ల బ్యాడ్జిలు ధరించి చేపట్టే ధర్నాకు అనుమతి లభించిందన్నారు.

ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ధర్నా కార్యక్రమం వ్యక్తిగత సమస్యల కోసం కాదని, లక్షలాది ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్య అన్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ఈ కార్యక్రమాన్నీ చేపట్టామన్నారు. ప్రభుత్వ వ్యవస్థ సజావుగా సాగడంలో ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని, ప్రకృతి వైపరీత్యాలు, ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, శాంతిభద్రతలు, నీటి సరఫరా, శానిటేషన్, విద్య, వైద్యం, సంక్షేమ పథకాల అమలు వంటి ప్రతి రంగంలో ఉద్యోగులే ప్రధాన భూమిక పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉద్యోగులు తమ న్యాయమైన హక్కులైన డీఏ, ఇంక్రిమెంట్లు, పీఆర్సీ, సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు కోరుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపకారాలు కాకుండా ఉద్యోగుల హక్కులేనని స్పష్టం చేశారు.

ఉద్యోగుల జీతభత్యాల నుండి 15% మొత్తాన్ని తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేయడాన్ని స్వాగతించినప్పటికీ, వృద్ధ తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం మాత్రమే సరిపోదని, వారిని ప్రత్యక్షంగా చూసుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. బదిలీల వల్ల ఉద్యోగులు కుటుంబాల నుంచి దూరమవుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని అన్నారు. వృద్ధ తల్లిదండ్రులు ఉన్న ఉద్యోగులను వారి స్వంత జిల్లాల్లోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, బదిలీల విషయంలో సడలింపులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపకారం కాదని, మానవతా బాధ్యత అని పేర్కొన్నారు. 30--35 సంవత్సరాలు సేవలందించిన రిటైర్డ్ ఉద్యోగులు తమ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్నారని, ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగి బలంగా ఉంటే ప్రభుత్వం బలంగా ఉంటుంది... ప్రభుత్వం బలంగా ఉంటే ప్రజాసంక్షేమం సాఫల్యం అవుతుంది అనే సందేశంతో ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళిచరణ్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి కటకం రమేష్, పేండ్యల కేషవ రెడ్డి , ఉపాధ్యాయ సంఘ నాయకులు సుంకిశాల ప్రభాకర్ రావు, చకినాల రామ్మోహన్, జాలి మహేందర్ రెడ్డి, చంద్రమౌళి, చింతపల్లి అశోకరావు, ఎండి సలీం, దోనికేన సునీల్ కుమార్, నాయకులు గడ్డం సుధాకర్ ,

డాక్టర్ అరవింద్ రెడ్డి, సర్దార్ హర్మిందర్ సింగ్, కిరణ్ కుమార్, కోట రామస్వామి, శంకర్ , గూడ ప్రభాకర్ రెడ్డి, మారుపాక రాజేష్ భరద్వాజ్, వెలిచాల సుమంతరావు లు పాల్గొన్నారు.




## బడ్జెట్ రూ.5కోట్లు.. వసూళ్లు రూ.180 కోట్లు..
# రికార్డులు బద్దలు కొడుతున్న 'వాళా2'

తక్కువ బడ్జెట్‌తో రూపొంది, ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తున్నాయి మలయాళ చిత్రాలు. తాజాగా ఈ జాబితాలో మరో చిత్రం వచ్చి చేరింది. చేరడమే కాదు. ఏకంగా అగ్ర కథానాయకుల చిత్రాల వసూళ్లు దాటేస్తోంది. అంతేకాదండోయ్, మలయాళ ఇండస్ట్రీలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో టాప్5లో నిలిచింది. అదే 'వాళా2'.

**మొదటి భాగమూ సంచనలమే..**

'వాళా: బయోపిక్ ఆఫ్ ఎ బిలియన్ బాయ్స్'. విష్ణు, అజు థామస్, మూస అనే ముగ్గురు ఫ్రెండ్స్. ఎప్పుడూ అల్లరి చేస్తూ తల్లిదండ్రులకు ఏదో ఒక ఇబ్బందులు తీసుకొస్తుంటారు. వీళ్లకు కలామ్, వివేక్ ఆనంద్ అనే మరో ఇద్దరు ఫ్రెండ్స్ తోడవుతారు. వీళ్లంతా ఓ ఇంజినీరింగ్ కాలేజీలో చేరతారు. అక్కడి నుంచి రోజూ గొడవలే. ఏకంగా అధ్యాపకుడిపై చేయి చేసుకుంటారు. ఇలా నిత్యం ఏదో ఒక గొడవలు, అల్లరితో గడిపే ఈ స్నేహితులు ఊహించని విధంగా డ్రగ్స్ కేసులో పట్టుబడతారు. మరి వీళ్లు డ్రగ్స్ కేసులో ఎలా చిక్కుకున్నారు? ఆ కేసు నుంచి బయటపడ్డారా? అన్న అంశాలను ఆద్యంతం ఆసక్తికరంగా దర్శకుడు ఆనంద్ మేనన్ తీర్చిదిద్దారు.. రూ.4కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ ఫుల్‌రన్‌లో రూ.38 కోట్లు వసూలు చేసి సంచలనం సృష్టించింది.

**ఇప్పుడు రూ.5కోట్లతో తీస్తే, రూ.175 కోట్లు..**

ఆ చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన మూవీ 'వాళా: బయోపిక్ ఆఫ్ ఎ బిలియన్ బ్రోస్'. ఇంచు మించు మొదటి భాగం మాదిరిగానే ఇది కూడా నలుగురు స్నేహితుల కథ. హషీర్, అలన్, అజిన్, వినాయక్ అనే విద్యార్థుల జీవితంలో జరిగిన సంఘటనల సమాహారమే ఈ చిత్రం. రూ.5కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ ఏప్రిల్ 2న మలయాళంలో విడుదలైంది. తొలి రోజు నుంచే హిట్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ఇప్పటివరకూ రూ.180 కోట్లు వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఈ రెండు చిత్రాలకు విపిన్ దాస్ కథ అందించగా, రెండో భాగాన్ని సావిన్ ఎస్ఏ తెరకెక్కించారు. తెలుగు నిర్మాత సాహు గారపాటి కూడా ఈ చిత్రానికి ఒక నిర్మాత కావడం గమనార్హం.




# ప్రకృతి ఒడిలో మెరిసిపోతున్న నిహారిక!

పచ్చని ప్రకృతి ఒడిలో, పసుపు రంగు పూల డ్రెస్‌లో నిహారిక కొణిదెల మెరిసిపోతున్నారు. తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలలో ఆమె చిరునవ్వు, ఉల్లాసంగా ఉన్న తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ అద్భుతమైన ఫోటోలను విష్ణు తన కెమెరాలో బంధించగా, మనోజ్ఞ గొల్లపూడి స్టైలింగ్ అందించారు.

నటిగా, నిర్మాతగా దూసుకుపోతున్న నిహారిక: మెగా ఫ్యామిలీ నుంచి వచ్చిన నిహారిక, కేవలం నటిగానే కాకుండా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాతగా కూడా తన ముద్ర వేస్తున్నారు. ఇటీవలే ఆమె నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' భారీ విజయాన్ని అందుకుంది.

- తాజా విడుదల: ఏప్రిల్ 3, 2026న సంగీత్ శోభన్ హీరోగా ఆమె నిర్మించిన ఫాంటసీ కామెడీ చిత్రం 'రాకాసా' విడుదలై మంచి టాక్ సంపాదించుకుంది.
- రాబోయే చిత్రాలు: నటిగా ఆమె నటించిన 'వాట్ ది ఫిష్' ఈ నెలాఖరున విడుదల కానుంది.
- భారీ ప్రాజెక్ట్: తన అన్నయ్య వరుణ్ తేజ్‌తో కలిసి 'భారీ' అనే భారీ బడ్జెట్ స్పోర్ట్స్ డ్రామాను ఆమె నిర్మిస్తున్నారు.


వరుస ప్రాజెక్టులతో అటు నటిగా, ఇటు నిర్మాతగా నిహారిక టాలీవుడ్‌లో తన జోరును కొనసాగిస్తున్నారు.

## 'టాక్సిక్' అలాంటి చిత్రం కాదు..: యశ్




భిన్న నేపథ్యాలున్న కథలతో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు యశ్. ప్రస్తుతం నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లో నటిస్తున్నారు. దీనితో పాటు.. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో 'టాక్సిక్' చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'టాక్సిక్' టీజర్ చూసి అందరూ ఇది గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటున్నారని కానీ, ఇది అలాంటి చిత్రం కాదని స్పష్టం చేశారు. జూన్ 4న విడుదల కానున్న 'టాక్సిక్' గురించి యశ్ మాట్లాడుతూ.. ''నేను పదేపదే చెబుతున్నా.. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ సినిమా కాదు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతోంది. భిన్నమైన ప్రపంచం.. కొత్త కథాంశంతో రానుంది. ఆకట్టుకునే విజువల్స్ ఉన్నాయి. మొదటిసారి ఒక సినిమాను ఇంగ్లిష్‌లో కూడా తెరకెక్కిస్తున్నారు. టీమ్ అంతా ఎంతో ఉత్సాహంగా పని చేస్తోంది. నా అభిమానులు నా నుంచి ఏం ఆశిస్తున్నారో నాకు తెలుసు. అందుకే ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కచ్చితంగా ఇది మిమ్మల్ని అలరిస్తుంది.

## తెలుగులో ఆలస్యంగా
# 'పల్లిచట్టంబి'.. విడుదల ఎప్పుడంటే?



మలయాళ నటుడు టొవినో థామస్, కయాదు లోహర్ జంటగా నటించిన తాజా చిత్రం 'పల్లిచట్టంబి'. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా డిజో జోస్ ఆంటోనీ ఈ సినిమాని తీర్చిదిద్దారు. మలయాళంతో పాటు, తెలుగులోనూ ఏప్రిల్ 15న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అనుకున్న తేదీ ప్రకారం ఇప్పటికే మలయాళంలో ఈ మూవీ విడుదలైంది. తెలుగులోనూ విడుదల చేయడానికి ప్రయత్నించగా, సాంకేతిక సమస్యల కారణంగా సినిమా ఆలస్యమైనట్టు సమాచారం. బన్ని వాస్ వర్క్స్ పతాకంపై తెలుగులో ఏప్రిల్ 17న 'పల్లిచట్టంబి'ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. విజయ్ రాఘవన్, సుధీర్, బాబురాజ్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. ముఖ్యంగా టొవినో థామస్ మాస్ ఎలివేషన్స్, యాక్షన్‌తో అలరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 1950, 60ల కాలం నాటి చారిత్రక నేపథ్యంతో ఈ సినిమా రూపొందినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.

## మరింత ఆలస్యంగా 'మాతృభూమి'.. కారణమిదే!




బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'మాతృభూమి'. ప్రకటించిన నాటి నుంచే వార్తల్లో నిలిచిన ఈ సినిమా మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రం విడుదల మరింత ఆలస్యం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈ సినిమా ఏప్రిల్‌లో విడుదల కావాల్సి ఉంది. అయితే చిత్ర యూనిట్ దీన్ని ఇంకా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌కు పంపలేదని సమాచారం. దీనివల్ల మే నెలలో కూడా ఈ సినిమా థియేటర్లలోకి రావడం కష్టమేనని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. దీనికి ప్రధాన కారణం సినిమాలో జరిగిన భారీ మార్పులేనని సమాచారం. భారత రక్షణ మంత్రిత్వశాఖ సూచనల మేరకు దర్శకుడు అపూర్వ లఖియా ఈ ప్రాజెక్టులో భారీస్థాయిలో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. అందులోభాగంగానేదాదాపు 40శాతం సినిమాను రీషూట్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. సినిమా కథలో కొన్ని కల్పిత అంశాలను, రొమాంటిక్ సీన్లను, బ్యాక్‌స్టోరీని అదనంగా జోడించి కొత్త వెర్షన్‌ను సిద్ధం చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. రక్షణ శాఖ అభ్యర్థన మేరకు సినిమాలో ఎక్కడా చైనా పేరును నేరుగా ప్రస్తావించకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారు.



## రామ్‌చరణ్ 'పెద్ది'..
# మరోసారి వాయిదా

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న 'పెద్ది' మరోసారి వాయిదా పడింది. సోషల్ మీడియా వేదికగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఏప్రిల్ 30న రిలీజ్ కావాల్సిన ఈ చిత్రాన్ని జూన్‌కు పోస్ట్‌పోన్ చేసింది. కొత్త విడుదల తేదీని అతి త్వరలోనే ప్రకటిస్తామని తెలిపింది. ''పెద్ది' సాంగ్స్, గ్లింప్స్‌పై మీ ఆదరణకు ధన్యవాదాలు. టాకీ పార్ట్ షూటింగ్ పూర్తయింది. ఒక్క పాట షూటింగ్ మిగిలి ఉంది. అవుట్‌పుట్‌తో సంతోషంగా ఉన్నాం. ఇంత గొప్ప కంటెంట్ మా చేతిలో ఉంది కాబట్టి.. దానిని మరింత బాగా ప్రెజెంట్ చేయాలనుకుంటున్నాం. అందుకే పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్‌కు సంబంధించి సాంకేతిక నిపుణులకు మరికొంత సమయం ఇవ్వడం ముఖ్యం అనుకున్నాం. మీకు బెస్ట్ థియేట్రికల్ అనుభూతి ఇవ్వడం మా బాధ్యత. దీనిని దృష్టిలో పెట్టుకుని వాయిదా వేశాం'' అని 'పెద్ది' టీమ్ వివరించింది. మార్చిలోనే రావాల్సిన ఈ మూవీ ఇంతకుముందు ఈనెల 30కు వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ఇది. జాన్వీ కపూర్ హీరోయిన్ కాగా.. కన్నడ నటుడు శివరాజ్‌కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ, జగపతి బాబు తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమే ప్రధాన అజెండాగా పని చేస్తాం

**-సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సంపూర్ణం**

**-పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించిన పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జ వీరయ్య యాదవ్**



సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 15: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు సరైన ప్రెస్ క్లబ్ భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమే ప్రధాన అజెండాగా సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ పని చేస్తుందని సూర్యాపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జ వీరయ్యయాదవ్ అన్నారు. బుధవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఆయా జర్నలిస్టు సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యాపేట ప్రెస్ క్లబ్ పూర్తి స్థాయి నూతన కమిటీని ఎన్నిక చేసి మాట్లాడారు. యూనియన్లకు అతీతంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం నూతన కమిటీ వేసుకునేందుకు ముందుకు వచ్చిన జర్నలిస్టులందరికి అభినందనలు తెలిపారు. సూర్యాపేట ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయింపు జరిగినప్పటికి భవన నిర్మాణం చేసుకోలేకపోవడం బాధకరమన్నారు. తద్వారా జర్నలిస్టులకు సరైన గుర్తింపు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రస్తుతం ఏర్పడిన ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అందరిని కలుపుకొని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పాటుపడుతుందన్నారు. ప్రతి జర్నలిస్టు నూతన కార్యవర్గానికి సహకరించి జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారంతో పాటు నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కార్యవర్గ గౌరవాధ్యక్షులుగా చలసాని శ్రీనివాసరావు, నాయిని శ్రీనివాస రావు, అధ్యక్షులుగా వజ్జె వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఐతగాని రాంబాబు, కోశధికారిగా తల్లాడ చందన్, గౌరవ సలహాదారులుగా మిక్కిలినేని శ్రీనివాసరావు, షేక్ జహంగీర్, గుండా శ్రీనివాస్ గుప్తా, తోట నర్సయ్య, వర్ధిల్లి అరుణ క్రిష్ణ, బంటు క్రిష్ణ, చల్లా చంద్రశేకర్, రాపర్తి మహేష్, ప్రచార కార్యదర్శిగా ఉటూకూరి రవిందర్, ఉపాధ్యక్షులుగా సుంకరబోయిన వెంకటయ్య, పెద్దింటి శ్యాంసుందర్రెడ్డి, చౌగాని నరేందర్, మదూరి బ్రహ్మచారి, దేవరగట్ల సతీష్, పులుసు నాగరాజు, గుడిపూడి రామక్రిష్ణ, ఉయ్యాల నర్సయ్య, ఖలీల్, మామిడి శ్రావణ్, బొడ్డు నాగరాజు, వేల్పుల ప్రవీణ్, సహాయ కార్యదర్శులుగా కందుకూరి యాదగిరి, అమరగాని నాగేందర్, మాదగాని వేణు, కందుల నాగరాజు, ఎరుకల సైదులు, బుక్క ఉపేందర్, పెనుగొండ మల్లికార్జున్, మామిడి శంకర్, పడిసిరి వెంకట్, దుర్గం బాలు, సంయుక్త కార్యదర్శులుగా బచ్చు పురుషోత్తం, షేక్ రషీద్, మాదవ్, కొండ్లి క్రిష్ణయ్య, పుట్ట రాంబాబు, బచ్చలకూరి వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా లింగాల సాయి, కంచర్ల సురేందర్, జంపాల ఉపేందర్, దుస్స చంద్రశేఖర్, గిరిష్కుమార్లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు బొజ్జ ఎడ్వర్డ్, గునగంటి సురేష్, బుక్క రాంబాబు, ఉట్కూరి రవిందర్, జర్నలిస్టు సంఘాల నాయకులు మిక్కిలినేని శ్రీనివాసరావు, నాయిని శ్రీనివాసరావు, కందుకూరి యాదగిరి తోపాటు పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.




## యూఎస్ ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష

కామారెడ్డి (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 15: కామారెడ్డి జిల్లా కేంద్రంలో యూఎస్ ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు ప్రతినిధులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించారు. నాయకులు మాట్లాడుతూ, యూఎస్ ట్రేడ్ డీల్ వల్ల దేశీయ రైతులు, వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం వల్ల విదేశీ కంపెనీలకు అధిక ప్రాధాన్యం లభించి, స్థానిక ఉత్పత్తులు, రైతుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని, యూఎస్ ట్రేడ్ డీల్‌ను వెంటనే పునర్విమర్శించాలని డిమాండ్ చేశారు. ఈ సత్యాగ్రహ దీక్షలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ యువజన కార్యదర్శి రోషిణి జైస్వాల్, కామారెడ్డి మున్సిపల్ ఛైర్మన్ ఉమారాణి విచ్చేసి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు శ్రీనివాస్, సర్దార్, ఇమ్రోజ్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సందీప్ జిల్లా కార్యదర్శులు అజ్మత్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయి సమావేశాలకు ఏర్పాట్లు చేసుకోవాలి

**: కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్**

సూర్యాపేట (భారత శక్తి జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 15: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16న నిర్వహించే మండల స్థాయి సమావేశములకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. వెబ్ ఎక్స్ ద్వారా జిల్లా ఎస్పీకె. నరసింహ ఆర్డిఓ,తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎపిఓ, ఎపిఎమ్, ఎమ్ పి ఓ లతో మాట్లాడుతూ "ప్రజా పాలన ప్రగతి ప్రణాళీక" కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16 న మండల స్థాయి కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని వాటిలో ప్రస్తుత రాబోయే ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై విస్తృత అవగాహన కల్పించండము పరిపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించండము స్థానిక సమస్యలను మరియు అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించండము అనగా, పారిశుధ్యం, పరిశుభ్రత & ఫైల్ క్లియరెన్స్,అరైవ్ అలైవ్ థీమాటిక్ వీక్ లో భాగంగా కార్యక్రమంలో సమావేశమైన ప్రజలకు హెల్మెట్లు / సీట్ బెల్టులు ధరించడం, ట్రాఫిక్ నియమాలు రహదారి భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించండము, రోడ్డు భద్రతపై పౌరులతో ప్రతిజ్ఞ చేయించటం, మండల పరిధిలో గల ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చు పౌరులకు నో హెల్మెట్ నో ఎంట్రీ బోర్డులు విధిగా కార్యాలయంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి,హౌసింగ్ పిడి సిద్ధార్థ, డీఈఓ అశోక్, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, డీఏఓ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ అధికారులు దయానంద రాణి , నరసింహ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి హైస్కూల్లో చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15(భారత శక్తి ): బైంసా పట్టణంలో నిర్వహిస్తున్న 'Arrive Alive' రోడ్ సేఫ్టీ కార్యక్రమం మూడవ రోజు సందర్భంగా చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి స్కూల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ఏ.ఎస్పి. రాజేష్ మీనా, ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రోడ్డు భద్రతపై మానవహారం నిర్వహించారు. అలాగే రోడ్డు నియమాలను తప్పకుండా పాటిస్తామని ప్రమాణం చేశారు.

## రేగొండ లో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం



రేగొండ, ఏప్రిల్ 15 (భారత శక్తి) జయశంకర్ భూపాలపల్లి జిల్లారేగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం పున్నం రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి జేఏసీ కన్వీనర్ పైడిపల్లి రమేష్ హాజరయ్యారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన హైదరాబాద్ తార్నాక లో మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగే సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులు వారు మనకు రావాల్సిన న్యాయమైన డిమాండ్లు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలను అమలు చేయాలని, ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల నూతన కమిటీ ఏర్పాటు చేయగా మండల అధ్యక్షులుగా పత్తి బుచ్చిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఏడు నూతల విజేందర్ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు దాసరి తిరుపతిరెడ్డి, మైస బిక్షపతి, పట్టెం శంకర్, అయిలి శ్రీధర్ గౌడ్, రూపురెడ్డి లింగారెడ్డి, గండి తిరుపతి , గోగుల అశోక్ రెడ్డి, గుర్రాల సుమన్ రెడ్డి వెల్దండి అశోక్ ముదురు కోళ్ల సుధాకర్ మాడగాని రామచందర్, మడికంటి ప్రభాకర్, మాచర్ల లింగమూర్తి, కర్ణ బిక్షపతి, ఐలి శ్రీధర్ గౌడ్, సామర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

**: రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 15: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కంది మండల కేంద్రంలోని ఐఐటీ ప్రాంగణంలో రవాణా శాఖ మరియు రోడ్లు & భవనాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్అలైవ్" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలోని 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 13 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని ఆయన అన్నారు.రోడ్డు ప్రమాదాలు ఒక కుటుంబాన్ని పూర్తిగా దెబ్బతీస్తాయని, భవిష్యత్తును చీకటిలో నెట్టేస్తాయని పేర్కొంటూ, చిన్నప్పటి నుంచే రోడ్డు భద్రతను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి తక్షణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ప్రమాదాల్లో గాయపడిన వారికి సాయం చేసే వారికి ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 1.8 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించడం ఆందోళనకరమని, ప్రతి నిమిషం ఎక్కడో ఒకచోట ప్రమాదం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో వీడియోలు తీయడం కాకుండా బాధితులను ఆసుపత్రికి తరలించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు పాటించకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణమని, చిన్నప్పటి నుంచే వాటిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.టి.జి.ఎస్. ఆర్.టి.సి ఎండి నాగిరెడ్డి మాట్లాడుతూ సంస్థకు చెందిన 10,081 బస్సులతో దేశంలో మూడవ అతిపెద్ద రవాణా సంస్థగా నిలిచి, రోజుకు 6 లక్షల మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నామని తెలిపారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి జాతీయ రహదారులపై అధికంగా జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐఐటీ విద్యార్థుల ఆవిష్కరణలను రోడ్డు భద్రతలో వినియోగించుకోవాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యలను వివరించి, జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా "అరైవ్అలైవ్", "రహవీర్" మరియు రోడ్డు భద్రత నిబంధనలకు సంబంధించిన పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞను ఎంపీ రఘునందన్ రావు అందరితో చేయించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాష్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, టీజీఎస్ఆర్టీసీ కమిషనర్ ఇల్లంబర్తి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐఐటీ డైరెక్టర్ మూర్తి, అదనపు కలెక్టర్ పాండు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వెంకటరమణ, పోలీస్ మరియు రవాణా శాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణ సమయంలో రోడ్డు నియమాలు పాటించండి

*** సూర్యాపేట జిల్లా కలెక్టర్, ఎస్పీ**



సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 15: ప్రయాణ సమయంలో తల్లితండ్రులు రోడ్డు నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తల్లితండ్రులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణ సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం 3వ రోజు సూర్యాపేట పట్టణం లో గల సిటీ టాలెంట్ హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ హాజరయ్యారు. రహదారి వినియోగంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల గురించి పట్టణ సి ఐ వెంకటయ్య, సూర్యాపేట ఎసిపి ప్రసన్న కుమార్, రవాణా శాఖ అధికారి జయప్రకాష్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు తెలిపే కరపత్రాలు పోస్టర్లను అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని కోరారు. రోడ్లపై ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై నిర్లక్ష్యం జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ వినియోగం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఎవరైనా తప్పుడు మార్గాలు సూచించిన తప్పుడు పనులకు ప్రోత్సహించిన వాటిని ఉపాధ్యాయుల దృష్టికి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులతో పాటు వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్లపై తల్లిదండ్రులు ఆజాగ్రత్తగా ఉండడం వల్ల చాలా మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. రోడ్డు నియమాల గురించి రోడ్లపై పాటించాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు ఇంట్లో తల్లిదండ్రులకు తెలియజేయాలని హెల్మెట్ వాడడం సిట్ బెల్ట్ ధరించడం గురించి వివరించాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపకూడదు అనే విషయం గురించి తల్లిదండ్రులకు లేఖల ద్వారా తెలియజేయాలని సూచించారు.

# నందనవనంలో అర్ధరాత్రి మహనీయుల విగ్రహాల తొలగింపు

* మహనీయుల విగ్రహాలపై రాజకీయమా....??
* విగ్రహాలను తొలగింపజేసిన ఆ అదృశ్య శక్తి ఎవరు...?
* బాబా సాహెబ్ జయంతి రోజే తొలగించాలా...అసలు కారణం ఏందీ..?
* మధ్యరాత్రి 3 గంటలకు పోలీసుల హంగామా ఎందుకు...?
* 3 వందల మంది పోలీసుల బందోబస్తు ఎందుకు..? ఎవరి మీద కక్ష...?
* విగ్రహాలు యధావిధిగా ఏర్పాటు చేయాలనీ దళిత సంఘాల డిమాండ్...

ఎల్బీనగర్, ఏప్రిల్ 15 (భారత శక్తి): ఎల్బీనగర్ పరిధిలోని నందనవనం కాలనీ లక్కీ హోటల్ సమీపంలో ఏర్పాటు చేసిన డా. బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల తొలగింపు ఉద్రిక్తతలకు దారి తీసింది. అంబేద్కర్ జయంతికి ఒకరోజు ముందు అనగా సోమవారం ఘనంగా ఆవిష్కరించుకున్న ఈ మహనీయుల విగ్రహాలను పార్టీలకతీతంగా స్థానికులు, స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఇతర నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. అయితే ఏర్పాటు చేసిన కొన్ని గంటల వ్యవధిలోనే రోజు గడవకముందే మంగళవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో అనుమతులు లేవన్న కారణంతో భారీ పోలీస్ బందోబస్తు మధ్య విగ్రహాలను అక్కడి నుండి తొలగించారు.







అధికారులు తీసుకున్న ఈ చర్యపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ "రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు అనుమతి అవసరమా?" అంటూ ప్రశ్నించారు. స్థానిక సంఘాల నాయకులు నిరసన తెలిపారు. విగ్రహాల తొలగింపును నిరసిస్తూ స్థానికులు రోడ్డుపై బైఠాయించి 'మాకు న్యాయం కావాలంటూ ' ధర్నా చేపట్టారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకుని, తిరిగి విగ్రహాలను ఇక్కడే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ఆ ప్రాంతంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అంబేద్కర్ జయంతి రోజునే ఈ ఘటన జరగడం పట్ల దళిత సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఇది చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశాయి. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. విగ్రహాల తొలగింపులో వెనక ఉన్న అదృష్య శక్తి ఎవరో బయటకు రావాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఏదో ఒక మూలన, ఎవరికీ ఇబ్బంది కలుగకుండా విగ్రహాలు ఏర్పాటు చేసి ఆరాధించుకుంటామంటే అనుమతులు ఇవ్వని అధికారులు, మరి ప్రజలు, వాహనదారులు ప్రయాణించే రోడ్లపై, రోడ్ల పక్కన అనుమతులు లేకుండా పుట్ పాత్ లు ఆక్రమించి వ్యాపారాలు చేసే వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. మహనీయుల పట్ల ఇంత అమానుషంగా ప్రవర్తించడం ఏమిటని నిలదీస్తున్నారు. ఈ విషయమై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి విగ్రహాలు ఏర్పాటు చేసిన చోటనే తిరిగి అధికారులు విగ్రహాలు ఏర్పాటు చేసేలా ఆందోళనలు చేపడతామని దళిత సంఘాల నాయకులు, స్థానికులు పేర్కొన్నారు.



## నమ్ముకున్న కార్యకర్తకు అండగా నిలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

* చికిత్స కోసం లక్ష రూపాయల తక్షణ ఆర్థిక సహాయం

పటాన్‌చెరు, ఏప్రిల్ 15, (భారత శక్తి) : తనను నమ్ముకున్న కార్యకర్తలకు, మద్దతుదారుల కష్టనష్టాల్లో వెన్నంటి నిలుస్తూ నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీకి చెందిన యూసుబ్ దశాబ్దాలుగా ఎమ్మెల్యే జిఎంఆర్ అనుచరుడుగా కొనసాగుతున్నారు. నికార్సైన కార్యకర్తగా అనునిత్యం ఎమ్మెల్యే జిఎంఆర్ కోసం పనిచేసేవారు. ఇటీవల క్యాన్సర్ వ్యాధి సోకి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ బుధవారం ఉదయం యూసుబ్ నివాసానికి వెళ్లి పరామర్శించి..ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని.. అండగా ఉంటానని భరోసా అందించారు. తక్షణ వైద్య చికిత్స నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నిపుణులైన వైద్యులచే చర్చించి మెరుగైన వైద్య చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా తన కష్ట నష్టాల్లో.. గెలుపు ఓటముల్లో.. తమ కుటుంబానికి అండగా నిలుస్తున్న ప్రతి కార్యకర్తకు వెన్నంటి నిలుస్తున్నామని తెలిపారు. నమ్ముకున్న నాయకుడు తన కష్టాల్లో అండగా నిలవడం ఎంతో సంతోషంగా ఉందని యూసుబ్ తెలిపారు.

# రాక్ టౌన్‌లో హిందూ సమ్మేళన హోరు

* ఆధ్యాత్మిక వైభవంతో పులకించిన రాక్ టౌన్ కాలనీ.. సాంస్కృతిక ప్రదర్శనలతో అదరగొట్టిన చిన్నారులు

ఎల్బీనగర్, ఏప్రిల్ 15 (భారత శక్తి): హైదరాబాద్‌లోని రాక్ టౌన్ బస్తీ మంగళవారం రాత్రి ఆధ్యాత్మిక శోభతో మెరిసిపోయింది. హిందూ సమ్మేళన మహోత్సవం పేరిట నిర్వహించిన ఈ వేడుక అత్యంత వైభవంగా సాగింది. సుమారు 1200 మందికి పైగా మహిళలు, చిన్నారులు, స్థానికులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పురాణ గాథలను ప్రతిబింబించేలా వేసిన నాటికలు, సంప్రదాయ నృత్యాలు, భక్తి పాటలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా చిన్నారుల ప్రదర్శనలు సాగాయి.

**సంస్కృతి పరిరక్షణ అందరి బాధ్యత:**

సమ్మేళనానికి హాజరైన వక్తలు హిందూ ధర్మం, సంప్రదాయాల విశిష్టతను వివరించారు.

* మల్లంపాటి భారతి (అసోసియేట్ ప్రొఫెసర్) భారతీయ జీవన విధానంలో కౌశలం, సంప్రదాయాల పాత్రను వివరించారు.
* డాక్టర్ భాస్కర యోగి:సాహిత్య ప్రచారం ద్వారా ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. అనంతానంద భారతి స్వామి హిందూ ధర్మ పరిరక్షణపై అనుగ్రహ భాషణం చేస్తూ భక్తులకు దిశానిర్దేశం చేశారు.

**ప్రతిభకు పురస్కారం:**

వివిధ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు. రిటైర్డ్ తహసీల్దార్ హనుమంతరావు నేతృత్వంలోని నిర్వహక సమితి సభ్యులు సమష్టిగా కృషి చేసి ఈ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ తరహా కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

* రామచంద్రపురం ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ విహారయాత్రకు 15 లక్షల రూపాయల అందచేత..
* ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం, ఏప్రిల్ 15 (భారత శక్తి) : పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రపురం ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కాశీ, అయోధ్య, ఢిల్లీ విహారయాత్రను బుధవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విహారయాత్ర కోసం 15 లక్షల రూపాయల సొంత నిధులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో అనుభవం కలిగిన





తెలిసిన పెన్షనర్లు నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు సూచనలు అందించాలని కోరారు. గత దశాబ్ద కాలంగా పెన్షనర్ల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు.. వారికి సొంత భవనం సైతం నిర్మించి ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారి కష్టసుఖాల్లో అండగా ఉంటున్నామని తెలిపారు. తమ సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు పెన్షనర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు రామిరెడ్డి, రాములు, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు సహాయక పరికరాలు అందజేసిన ఎంపీ కొండా విశేశ్వర్ రెడ్డి

ఎల్బీనగర్, ఏప్రిల్ 15 (భారత శక్తి ): చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి బుధవారం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ లోని జిల్లా డిసేబులిటీ సెంటర్‌కు విచ్చేసి, ఆర్టిఫిషల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏఎల్ఐఎంసీఓ ద్వారా వికలాంగులకు సహాయక పరికరాలను అందజేసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, పీఎం నరేంద్ర మోడీ దూరదృష్టి మరియు సంకల్పబలం వల్లే ఈరోజు దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ మాత్రమే కాకుండా, వారికి గౌరవప్రదమైన జీవనోపాధి అవకాశాలు కూడా కల్పించబడుతున్నాయి. వివిధ ఇండస్ట్రీస్, కంపెనీలలో దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఆయన చొరవతోనే సాధ్యమైంది. "దివ్యాంగులు స్వయం సమర్థులుగా, ఆత్మ విశ్వాసంతో జీవించాలి" అనే ఆయన దృష్టికోణం సమాజంలో సానుకూల మార్పు తీసుకువస్తోందని, ఇలాంటి గొప్ప




సంకల్పంతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్న నరేంద్ర మోడీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఈడి పియుష్ మిట్టల్, కందుకూరు డివిజన్ ఆర్డిఓ ఎన్. జగదీశ్వర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ గీత, నోడల్ ఆఫీసర్ పి. రమేష్, తహసీల్దార్ పి. వేణుగోపాల్, మాజీ కార్పొరేటర్లు ఆకుల శ్రీవాణి రాధా ధీరజ్ రెడ్డి, బీజేపీ నాయకులు అంజన్ కుమార్, కబీర్ దాస్, నర్సింహా రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# మాతృమూర్తి స్మృతిలో మధుయాష్కి

* అనసూయమ్మ ద్వితీయ వర్ధంతి: నివాళులర్పించిన కుటుంబ సభ్యులు

హయత్ నగర్, ఏప్రిల్ 15 (భారత శక్తి) : టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ తన మాతృమూర్తి యాష్కి అనసూయమ్మ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం నివాళులర్పించారు. హయత్ నగర్ లోని ఆమె సమాధి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

**జ్ఞాపకాల నెమరువేత**

ఈ సందర్భంగా మధుయాష్కి తన తల్లితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. క్రమశిక్షణ, సేవా గుణంలో ఆమె తనకు ఆదర్శమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులందరూ ఆమె చిత్రపటం వద్ద ప్రార్థనలు నిర్వహించి, ఆమె ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాష్కి కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు.

# మరో ఉద్యమానికి కేసీఆర్ సిద్ధం: కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్ 15 (భారత శక్తి) : నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. డీలిమిటేషన్ బిల్లు పేరుతో మనకు అన్యాయం జరిగితే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు. పార్లమెంటులో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతంగా ఉందని, డీలిమిటేషన్ తర్వాత ఇది అలాగే ఉండాలని అన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు సీట్లను 50 శాతం పెంచుతామని కిషన్ రెడ్డి చెబుతున్నారని, కానీ డీలిమిటేషన్ బిల్లులో ఆ అంశమే లేదని అన్నారు. కిషన్ రెడ్డి చెప్పిన ప్రకారం అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి, 17 లోక్ సభ స్థానాలకు 26 పెరుగుతాయని చెప్పారని తెలిపారు. కానీ బిల్లులో ఈ పెరుగుదల లేదని అన్నారు. బీజేపీ ఎప్పుడూ తెలంగాణకు మిత్రుడు కాదని విమర్శించారు. 2014 ఏపీ పునర్విభజన బిల్లులోనే సీట్ల పెంపు హామీ ఉందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ అనుకూలమేనని, కానీ డీలిమిటేషన్ బిల్లులో మాత్రం తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

## డీలిమిటేషన్ పై
# తన వైఖరి వెల్లడించిన విజయ్

చెన్నై, ఏప్రిల్ 15, (భారత శక్తి) : పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న రాజ్యాంగ సవరణ బిల్లుపై తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ స్పందించారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. గురువారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో లోక్‌సభ స్థానాలను 543 నుంచి 850కి పెంచేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026ను కేంద్రం చర్చకు తీసుకురావచ్చని విజయ్ పేర్కొన్నారు. పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును స్వాగతిస్తున్నామని, అయితే దానికంటే ముందు డీలిమిటేషన్ బిల్లుకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. విజయ్ తన ప్రకటనలో వివరిస్తూ.. "జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను పునర్విభజిస్తే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పార్లమెంటులో గణనీయంగా తగ్గిపోతుంది. దీనికి విరుద్ధంగా, అధిక జనాభా కలిగిన ఉత్తరాది రాష్ట్రాల ప్రాబల్యం పెరుగుతుంది. ఇది సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంది. దీనివల్ల పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల గొంతు బలహీనపడి, భాష, సంస్కృతి, రాష్ట్రాల హక్కులకు సంబంధించిన అంశాలపై తగినంత శ్రద్ధ లభించకపోవచ్చు" అని ఆందోళన వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రజల ఆకాంక్షలు, సమస్యలు పార్లమెంటులో సరిగ్గా వినిపించని దుస్థితి ఏర్పడుతుందని, ఇది వివక్షాపూరిత చర్యేనని ఆయన అభివర్ణించారు. ఈ సవరణ కేవలం రాజకీయ ప్రాతినిధ్యానికే కాకుండా, కేంద్ర నిధుల కేటాయింపులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని విజయ్ హెచ్చరించారు. ఇప్పటికే కేంద్ర బడ్జెట్‌లో తమ రాష్ట్రానికి సరైన ప్రాజెక్టులు, నిధులు కేటాయించడం లేదని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో జనాభా ఆధారంగా సీట్లను, నిధులను పంపిణీ చేస్తే దక్షిణాది రాష్ట్రాలు మరింత ఆర్థికంగా నష్టపోతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను పాటించిన రాష్ట్రాలను శిక్షించి, పాటించని రాష్ట్రాలకు బహుమతులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం తన ప్రతిపాదనను పునఃపరిశీలించి, ఈ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని విజయ్ డిమాండ్ చేశారు.

## భారత్‌లో తొలిసారి..
# హైదరాబాద్‌లో యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్

హైదరాబాద్, ఏప్రిల్ 15 (భారత శక్తి) :హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' తమ తొలి భారతీయ ఆఫ్‌షోర్ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఐటీ, బయోటెక్ రంగాల్లో ఇప్పటికే అంతర్జాతీయ ఖ్యాతి పొందిన నగర కీర్తి కిరీటంలో ఈ పరిణామం మరో కలికితురాయిగా నిలవనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించ తలపెట్టిన భారత్ ఫ్యూచర్ సిటీలోని ఎడ్యుకేషన్ జోన్‌లో ఈ విశ్వవిద్యాలయం శాశ్వత క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. దీని నిర్మాణం పూర్తయ్యే వరకు, నగరం నడిబొడ్డున ఉన్న లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌ను తాత్కాలిక ప్రాంగణంగా వినియోగించుకోవడానికి ప్రభుత్వం అనుమతించింది. 202728 విద్యా సంవత్సరం నాటికి కోర్సులను ప్రారంభించే లక్ష్యంతో వర్సిటీ ప్రతినిధులు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు (యూజీసీ) దరఖాస్తు ప్రక్రియను వేగవంతం చేశారు. 1836లో స్థాపించిన యూనివర్సిటీ ఆఫ్ లండన్, యూకేలోని అత్యంత పురాతన ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల్లో ఒకటి. క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్‌లో టాప్ 500లోపు ఉన్న విదేశీ వర్సిటీలనే భారత్‌లో అనుమతించాలన్న కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు ఇది పూర్తిస్థాయిలో అనుగుణంగా ఉంది. లండన్ బిజినెస్ స్కూల్, కింగ్స్ కాలేజ్ వంటి 17 ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల సమాఖ్యగా ఇది పనిచేస్తోంది. తెలంగాణను అన్ని రంగాల్లో గ్లోబల్ లీడర్‌గా నిలపాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే 13 ప్రతిష్ఠాత్మక యూకే పాఠశాలల ప్రతినిధులు కూడా హైదరాబాద్‌లో తమ శాఖల ఏర్పాటుకు ఆసక్తి చూపారు. ఈ పరిణామంతో స్థానిక విద్యార్థులు తక్కువ ఖర్చుతో అంతర్జాతీయ స్థాయి విద్యను పొందడంతో పాటు, నగరంలోని ఐటీ, బయోటెక్ సంస్థలకు నైపుణ్య మానవ వనరులు మరింతగా అందుబాటులోకి వస్తాయని నిపుణులు భావిస్తున్నారు.

# సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలు విడుదల... గతేడాది కంటే పెరిగిన ఉత్తీర్ణత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (భారత శక్తి) :సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) 10వ తరగతి పరీక్షా ఫలితాలను బుధవారం విడుదల చేసింది. ఈ ఏడాది మొత్తం 93.70 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గత ఏడాది (93.66 శాతం) ఉత్తీర్ణత శాతంతో పోలిస్తే ఇది స్వల్పంగా ఎక్కువ కావడం గమనార్హం. బుధవారం సాయంత్రం 4 గంటలకు విడుదల చేసిన ఈ ఫలితాలు బోర్డు అధికారిక వెబ్‌సైట్లతో పాటు డిజీలాకర్, ఉమంగ్ యాప్‌లలో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఏడాది పరీక్షల కోసం మొత్తం 24,83,479 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, వారిలో 24,71,777 మంది హాజరయ్యారు. వీరిలో 23,16,008 మంది ఉత్తీర్ణత సాధించినట్లు బోర్డు వెల్లడించింది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో 55,368 మంది విద్యార్థులు (2.24 శాతం) 95 శాతానికి పైగా మార్కులు సాధించారు. అలాగే, 2,21,574 మంది విద్యార్థులు (8.96 శాతం) 90 శాతానికి పైగా మార్కులు పొందారు. ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులలో 91 మంది 95 శాతం పైగా, 452 మంది 90 శాతం పైగా మార్కులు సాధించి సత్తా చాటారు. మరోవైపు, 1,47,172 మంది విద్యార్థులు (5.95 శాతం) కంపార్ట్‌మెంట్ కేటగిరీలో ఉన్నారు. వీరికి సప్లిమెంటరీ పరీక్షల ద్వారా ఫలితాలను మెరుగుపరుచుకునే అవకాశం కల్పించారు. జపాన్ నుంచి ఘనా వరకు 27 దేశాల్లో విస్తరించి ఉన్న సీబీఎస్ఈ, సకాలంలో ఫలితాలు విడుదల చేయడం ద్వారా తమ పారదర్శక, సమర్థవంతమైన పరీక్షా విధానాన్ని మరోసారి చాటుకున్నామని బోర్డు పేర్కొంది.

## హైదరాబాద్ సహా పలు జిల్లాలకు
# వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 15 (భారత శక్తి) : ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. రానున్న మూడు రోజుల్లో కూడా ఉష్ణోగ్రతలు క్రమంగా ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈరోజు నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# ట్రంప్ ఎఫెక్ట్: భారత్‌కు పోటెత్తుతున్న ఇరాన్ చమురు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (భారత శక్తి) :పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, ఇరాన్ నుంచి భారత్‌కు దాదాపు 4 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు వచ్చింది. సుమారు ఏడేళ్ల తర్వాత ఇరాన్ నుంచి భారత్ చమురును కొనుగోలు చేస్తోంది. యుద్ధం నేపథ్యంలో ఇరాన్ చమురుపై ఉన్న ఆంక్షలను అమెరికా ఇటీవల తాత్కాలికంగా ఎత్తివేసింది. ఈ నెల 19న గడువు ముగియనుండగా, దీనిని పొడిగించేది లేదని అమెరికా స్పష్టం చేసింది. ట్రంప్ ప్రభుత్వం ఇరాన్ చమురుపై విధించిన గడువు ఈ వారాంతంలో ముగియనున్నందున, భారత్ వ్యూహాత్మకంగా అంతకుముందే టెహ్రాన్ నుంచి చమురును దిగుమతి చేసుకుంటోంది. ఫిబ్రవరి చివరలో ప్రారంభమైన యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ప్రపంచ ఇంధన కొరత, ధరల స్థిరీకరణ కోసం అమెరికా రష్యా, ఇరాన్ ముడి చమురు కొనుగోళ్లకు తాత్కాలికంగా అనుమతించింది. దీనితో ఇరాన్ నుంచి భారత్ చమురును దిగుమతి చేసుకుంటోంది. ఇరాన్ చమురుతో నిండిన అతిపెద్ద ముడి చమురు రవాణా నౌక 'జయ' ఇప్పటికే భారత తూర్పు తీరంలోని పారాదీప్ వద్ద సరుకును దింపుతోంది. మరో చమురు నౌక 'ఫెలిసిటీ' పశ్చిమ తీరంలోని సిక్కాలో చమురును అన్‌లోడ్ చేస్తోంది. ఈ రెండు నౌకల్లో 2 మిలియన్ బ్యారెళ్ల చమురు చొప్పున వచ్చింది. భారతదేశం అవసరాల కోసం ఇరాన్ నుంచి ముడి చమురును సేకరిస్తామని ఈ నెల ప్రారంభంలో భారత్ తెలిపింది. ఇదిలా ఉండగా, ఇరాన్‌లోని ఖర్గ్‌లో ముడి చమురు నింపుకున్న 'డెర్యా' నౌక భారతదేశ పశ్చిమ తీరంలో నిలిచి ఉంది. అయితే ఏ రేవుకు వెళ్లాలన్నదానిపై ఈ నౌక తదుపరి ఆదేశాల కోసం వేచి చూస్తున్నట్లు తెలుస్తోంది.

# విద్య, వైద్య రంగాలలో భారీ పెట్టుబడులతో ప్రజలకు మెరుగైన సేవలు

: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

* సత్తుపల్లిలో ఒకేరోజు మూడు ఆసుపత్రులు ప్రారంభం
* రాష్ట్రవ్యాప్తంగా అదనంగా 14 వేల అదనపు స్పెషాలిటీ పడకల ఏర్పాటు లక్ష్యంగా చర్యలు
* జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం ప్రారంభం
* ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచిన ప్రభుత్వం
* నిలిచిపోయిన ఆసుపత్రులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చాం
* సత్తుపల్లిలో నిర్మించిన ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రినీ ప్రారంభించిన డిప్యూటీ సీఎం, మంత్రివర్యులు పొంగులేటి

ఖమ్మం బ్యూరో, (భారత శక్తి) ఏప్రిల్ 15: విద్య, వైద్య రంగాలలో భారీ పెట్టుబడులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లిలో 34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన వైద్య విధాన పరిషత్ 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించడంతో పాటు నేడు ఇదే నియోజకవర్గంలో ఒక 50 పడకల ఆసుపత్రి, మరో 30 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం, విద్యుత్ శాఖకు సంబంధించి పలు విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఎకో టూరిజం ప్రాంతాన్ని పరిశీలన చేయడం జరిగిందని అన్నారు. నేడు ప్రారంభమైన ఆస్పత్రులు ప్రజల పట్ల ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్య, వైద్య రంగాలపై అధికంగా పెట్టుబడి పెడుతూ ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు 14 వేల అదనపు పడకలు అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలు కూడా విద్య అందుకోవాలని లక్ష్యంతో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్నారు. డిజిటల్ విద్యా, క్రీడలు, కల్చరల్ యాక్టివిటీస్ అందుబాటులో ఉండేలా ఆ స్కూల్స్ నిర్మాణం అవుతున్నాయని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం ఉన్న రెసిడెన్షియల్ స్కూల్స్ లో పిల్లలకు మంచి నాణ్యమైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జెస్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 20 లక్షలకు పైగా విద్యార్థుల కోసం రాబోయే జూన్ 2 నుంచి అల్పాహార పథకం ప్రారంభిస్తామని తెలిపారు. నైపుణ్య విద్య ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లను మంజూరు చేసి యువతకు ఉపాధి లభించేలా అవసరమైన నైపుణ్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అడ్వాన్స్ సెంటర్ లను దానికి అనుబంధంగా చేయడం చేస్తున్నామని అన్నారు. ఏటీసీ సెంటర్లలో వివిధ కోర్సులు చేసే విద్యార్థులకు ప్రతినెల 2 వేల రూపాయల స్కాలర్షిప్ అందిస్తుందని అన్నారు. మన విద్యార్థులకు ఇక్కడే కాకుండా విదేశాలలో కూడా ఉపాధి అవకాశాలు లభించే విధంగా టామ్ కామ్ వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఆహార కొరత లేకుండా కోటి ఆరు లక్షల కుటుంబాలకు సన్న బియ్యం ప్రతినెలా సరఫరా చేస్తున్నామని అన్నారు.







ఖమ్మం జిల్లా వ్యవసాయ ఆధారితమైన జిల్లా అని, ఇక్కడ రైతుల కోసం గత కాంగ్రెస్ హయాంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించి ఆయకట్టు తీసుకొని వచ్చామని, నేడు మన ఇందిరమ్మ ప్రభుత్వం పెద్ద ఎత్తున నీటి వసతి కల్పించడం కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టిందని, ప్రస్తుతం జిల్లాలో 3,40,000 ఎకరాలకు ఆయకట్టు ఉంటే, అదనంగా మరో 3 లక్షల 16 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు నీరు అందించేందుకు ప్రభుత్వం 2500 కోట్లు విడుదల చేశామని అన్నారు. మన రాష్ట్రంలో అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. పేదలు ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నేరుగా 5 లక్షల రూపాయలు విడుదల చేస్తుందని, దేశంలో ఎక్కడ ఇటువంటి పథకం అమలులో లేదని అన్నారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి పురోగతి ఆధారంగా ప్రతివారం నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.పులి గుండాల చెరువు , కనికగిరి హిల్స్ ప్రపంచ టూరిజం స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి వైద్యానికి, విద్యకు ఎటువంటి లోటు రాకూడదనీ, ధనికులకు ఎటువంటి వైద్యం, విద్య అందుతున్నాయో, అటువంటి విద్య, వైద్యం పేదలకు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించక పోయినా పేదవాడే ప్రభుత్వానికి లోకమని భావించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. దివంగత నేత వైయస్సార్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని, గత పాలకులకు చిత్తశుద్ధి లేని కారణంగా పేదలు వైద్యం కోసం అనేక అవస్థలు పడ్డారని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం నూతన ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలను కాగితాలకే పరిమితం చేస్తే తాము వాటిని వేగవంతంగా పూర్తి చేసి పేదలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వం మధ్యలో వదిలిపెట్టిన మూడు ఆసుపత్రులను వేగంగా పూర్తి చేసి నేడు ప్రారంభించుకుంటున్నామని అన్నారు. వందల కోట్లు ఖర్చు చేసి ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేస్తున్నామని, కల్లూరు లో 50 పడకలు, పెనుబల్లి 30 పడకలు, సత్తుపల్లి లో 100 పడకల ఆసుపత్రులు నేడు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా వైద్యుల కొరత తగ్గించేందుకు వెంటనే అవసరమైన నియామక ప్రక్రియ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 కోట్లు ఖర్చు చేస్తూ దాదాపు 25 ఎకరాల విస్తీర్ణంలో 2500 మంది వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఇండియా సమీకృత గురుకులాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలతో పాటు, ప్రత్యేకంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేసామని ఈ పనులు కూడా త్వరలోనే ప్రారంభం అవుతాయని అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన మంచి కార్యక్రమాలను కొనసాగిస్తూనే అదనంగా సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు జారీ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత పాలకులు కమీషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు తప్ప పేదలకు ఇండ్లు కట్టలేదని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, త్వరలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు రాజకీయాలకతీతంగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లను తమ ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 64 కోట్ల వ్యయంతో సత్తుపల్లి నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు నేడు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు.

# రేషన్ 'పరేషాన్'.. లబ్ధిదారుల అవస్థలు!




హైదరాబాద్, ఏప్రిల్ 15 (భారతశక్తి): బంగారు తెలంగాణలో రేషన్ కష్టాలు.. పట్టణ ప్రాంతాల్లో రేషన్ పంపిణీ అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వం మూడు నెలల కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించడంతో లబ్ధిదారులకు కొత్త కష్టాలు వచ్చి పడ్డాయి. ఒకేసారి భారీ మొత్తంలో సరుకులు వస్తుండటంతో వాటిని ఇంటికి తీసుకెళ్లడానికి కూలీలు, ఆటో ఛార్జీల రూపంలో రూ. 200 నుంచి రూ. 300 వరకు అదనపు భారం పడుతోందని సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు. పని మానుకుని గంటల తరబడి క్యూలైన్లలో నిల్చున్నా.. చివరకు డీలర్ల చేతివాటంతో సరుకులు తక్కువగా వస్తున్నాయని ఆరోపిస్తున్నారు.

**గోధుమల పంపిణీలో 'డీలర్ల' దందా**

రేషన్ షాపుల్లో గోధుమల పంపిణీ అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. కార్డులకు సరిపడా గోధుమలు రావడం లేదని సాకు చూపుతూ డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. స్టాక్ ఉన్నా లేదని బుకాయిస్తూ పక్కదారి పట్టిస్తున్నారు. వాస్తవానికి కిలో గోధుమలు రూ. 7కే అందించాల్సి ఉండగా, కొన్నిచోట్ల డీలర్లు ఏకంగా రూ. 16 వసూలు చేస్తూ లబ్ధిదారుల జేబులు గుల్ల చేస్తున్నారు. అడిగితే "మీ ఇష్టం ఉన్న చోట చెప్పుకోండి" అంటూ దురుసుగా సమాధానం చెబుతుండటం గమనార్హం.

**తూకంలో మాయ.. బోర్డులు మాయం!**

నియమ నిబంధనల ప్రకారం ప్రతి రేషన్ షాపు ముందు స్టాక్ వివరాలు, ధరల పట్టిక ప్రదర్శించాలి. కానీ, నగరంలోని మెజారిటీ షాపుల్లో ఇవి ఎక్కడా కనిపించడం లేదు. తూకాల్లోనూ డీలర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మూడు నెలల సరుకు కలిపి తీసుకునేటప్పుడు సుమారు 2 నుంచి 3 కిలోల వరకు తక్కువ వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతూ డీలర్లతో కుమ్మక్కయ్యారని, అందుకే తనిఖీలు చేయడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా పౌరసరఫరాల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పంపిణీ తీరును పర్యవేక్షించాలని, సామాన్యులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

*** ఎండలో 'వడ'దెబ్బ.. కనీస సౌకర్యాలు శూన్యం**

మండిపోతున్న ఎండల్లో వృద్ధులు, మహిళలు గంటల తరబడి క్యూలైన్లలో వేచి చూస్తున్నారు. కనీసం త్రాగునీటి సౌకర్యం కూడా కల్పించకపోవడంతో లబ్ధిదారులు అస్వస్థతకు గురవుతున్నారు.

> "కూలి పని వదులుకుని వస్తే గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ఆటో కిరాయిలకే సగం డబ్బులు పోతున్నాయి. అధికారులు స్పందించి ధరల పట్టికలు ఏర్పాటు చేయించాలి. అక్రమాలకు పాల్పడుతున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలి."

**- కొండల్ .వేముల**





# మాతృమూర్తి స్మృతిలో మధుయాష్కి

*** అనసూయమ్మ ద్వితీయ వర్ధంతి: నివాళులర్పించిన కుటుంబ సభ్యులు**

హయత్ నగర్, ఏప్రిల్ 15 (భారత శక్తి) : టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ తన మాతృమూర్తి యాష్కి అనసూయమ్మ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం నివాళులర్పించారు. హయత్ నగర్ లోని ఆమె సమాధి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

**జ్ఞాపకాల నెమరువేత**

ఈ సందర్భంగా మధుయాష్కి తన తల్లితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. క్రమశిక్షణ, సేవా గుణంలో ఆమె తనకు ఆదర్శమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులందరూ ఆమె చిత్రపటం వద్ద ప్రార్థనలు నిర్వహించి, ఆమె ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాష్కి కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి: మధుయాష్కి గౌడ్

వనస్థలిపురం: ఏప్రిల్ 15 (భారతశక్తి): కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు డివిజన్ అధ్యక్షులు కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం వనస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో ఎల్బీనగర్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు పలు కీలక సూచనలు చేశారు:

* **సంక్షేమ పథకాల ప్రచారం: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి..**
* ఇందిరమ్మ ఇళ్లు: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో డివిజన్ అధ్యక్షులు భాగస్వామ్యం వహించి, నిజమైన అర్హులకు ఫలాలు అందేలా చూడాలి.
* ఓటర్ల జాబితా: త్వరలో జరగనున్న ఓటర్ల నమోదు ప్రక్రియ (ఎస్ఐఆర్)పై ప్రత్యేక దృష్టి సారించాలి. ఓట్ల తొలగింపు, కొత్త చేర్పుల విషయంలో బూత్ స్థాయి ఏజెంట్లు నిబద్ధతతో పనిచేయాలి.



ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, శ్రీపాల్ రెడ్డి, బండా సురేందర్ రెడ్డి, డి.శశిధర్ రెడ్డి, బుడ్డా సత్యనారాయణ, లింగాల కిషోర్ గౌడ్, వేణుగోపాల్ యాదవ్, మంజుల రెడ్డి పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, మెగావత్ గణేష్ నాయక్, నాయకులు తులసి శ్రీనివాస్, భీమిడి రామకృష్ణారెడ్డి, దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దాము మహేందర్ యాదవ్, కొండోజు శ్రీనివాస్, రిజ్వాన్, శ్రీనాథ్ తదితరులు హాజరయ్యారు.

# కేబుల్ న్యూస్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

**- ఏప్రిల్ 17లోపు దరఖాస్తు చేసుకోండి.**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15(భారత శక్తి) కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి హెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగర కేంద్రంగా స్టూడియోలు కలిగి, స్థానికంగా, జిల్లాలలో ప్రసారాలు అందించే చానళ్ళు రాష్ట్ర,జిల్లా స్థాయిలో కార్డులు పొందటానికి, జిల్లా స్థాయిలో స్టూడియోలు కలిగిన వారు ఆయా జిల్లాల్లో కార్డులు పొందటానికి నేరుగా ఈ నెల 17 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులో ఛానల్ పేరు మరియు స్టూడియో అడ్రస్ తో పాటు, ఎమ్ ఐ బి సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎం ఎస్ ఓ లతో చేసుకున్న ఛానల్ ప్లేస్మెంట్ అగ్రిమెంట్ల కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.అర్హత గల ఛానళ్లకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అక్రిడేషన్స్ జారీ చేయబడతాయని వివరించారు.

# శ్రీ పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్టకు మంత్రి వాకిటి శ్రీహరికి ఆహ్వానం

ఎల్బీనగర్, ఏప్రిల్ 15 (భారత శక్తి): తెలంగాణ పాలమూరు వీరుడు శ్రీ పండుగ సాయన్న విగ్రహాన్ని ఎల్బీనగర్ సెంటర్లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. బుధవారం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పశు సంరక్షణ పాడి అభివృద్ధి మత్య పరిశ్రమ క్రీడలు మరియు యువజన విభాగం శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ ను కలవడం జరిగింది. శ్రీ పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్టాపనకు పూర్తిగా సహకరిస్తానని చాలా సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా మీ కమిటీకి ఏమన్నా సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురండి తప్పకుండా వాటిని పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహ




కమిటీ ఎల్బీనగర్ హైదరాబాద్ అధ్యక్షులు గుంటి కురుమూర్తి ముదిరాజ్ గౌరవ అధ్యక్షులు బోయపల్లి లింగస్వామి గౌడ్ గౌరవ సలహాదారులు బొంత వెంకట్ ముదిరాజ్ మహిళ అధ్యక్షురాలు లింగన్న బోయిన సీతామాలక్ష్మి ముదిరాజ్ మహిళ ఉపాధ్యక్షురాలు గద్దె రత్నకుమారి ముదిరాజ్ ఉపాధ్యక్షులు సందుల కృష్ణయ్య ముదిరాజ్ పోచన్న గారి నరసింహ ముదిరాజ్ మంత్రిని కలిసి ఆహ్వానం పలికారు.

# ఓపెన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**: జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ (భారత శక్తి) జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల ప్రధాన కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు బుధవారం, తన ఛాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 20వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్న 2.30



నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు పూటలా పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాలో 1035 మంది పదవ తరగతి, 821 ఇంటర్, మొత్తం కలిపి 1856 మంది విద్యార్థులు, 5 ఎస్ ఎస్ సి, 4 ఇంటర్, మొత్తం 9 పరీక్ష కేంద్రాలలో ఓపెన్ పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాసేలా తగిన ఫర్నిచర్, తాగునీరు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, తదితర వసతులు ఉండాలన్నారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందితో కూడిన అత్యవసర వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన అత్యవసర మందులు, ఓఆర్ఎస్ పొట్లాలు అందుబాటులో ఉంచాలన్నారు. దూర ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవసరమైకు ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. ఈ సమావేశంలో డిఈఓ భోజన్న, డిఐఈఓ పరుశురాం, తపాలా శాఖ ఇన్స్ పెక్టర్, ఎసిజిఈ పరమేశ్వర్, ఆర్టీసీ, వైద్య శాఖల అధికారులు రమేష్, సౌమ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మచ్చా మల్లీశ్వరి కి శుభాకాంక్షలు తెలియజేసిన మురళి గణపారపు ముదిరాజ్



ఖమ్మం బ్యూరో, భారత శక్తి, ఏప్రిల్ 15: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి గురువారం రోజు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మచ్చ మల్లేశ్వరి ని నియమించడం చాలా సంతోషమని వైఎస్ఆర్సిపి ఖమ్మం జిల్లా యువజన నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ యువతకు పార్టీలో ప్రాథమిక ఇవ్వడం ద్వారా పార్టీ భాలోపేతానికి యువనాయకత్వాన్ని తయారు చేయడానికి ఎంతో ద్రోహత పడుతుందన్నారు. మురళి గణపరపు ముదిరాజ్ మంచా మల్లేశ్వరి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గర్గుల్ విద్యార్థిని కలిగోట వీణను అభినందించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 15: కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కలిగోట వీణ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ గర్వకారణంగా నిలిచింది. ఇటీవల రాంచీ, రాజగిర్‌లో నిర్వహించిన సబ్ జూనియర్ నేషనల్ హాకీ చాంపియన్‌షిప్‌లలో ఆమె అద్భుత ప్రదర్శనతో *భారత జట్టుకు ఎంపికైంది. ఈ ఇండియన్ టీం క్యాంప్ ఏప్రిల్ 19 నుండి భోపాల్‌లోని సాయి సెంటర్‌లో నిర్వహించబడనుంది. ఇక్కడి నుంచే జపాన్‌లో జరగనున్న సబ్ జూనియర్ (యు18) ఆసియా కప్‌కు భారత జట్టు కు ప్రాతినిధ్యం వహించనుంది. అండర్ 18 ఇండియన్ టీం కి సెలెక్ట్ అయిన కలిగొట వీణ ను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం తన చాంబర్ లో అభినందించి, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ



అధికారి ఎస్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.